# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ**



16లో..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 28, జనవరి 2023 16 పేజీలు



"ఇప్పటికే పెరిగిన విద్యుత్ చార్జీలు పేదోడిని ఇబ్బందులకు గురి చేస్తుంటే దానికి తోడు ఏసీడీ పేరిట విద్యుత్ శాఖ అదనపు భారం మోపుతుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా వినియోగించిన బిల్లు కంటే అదనపు చార్జీలే ఎక్కువగా ఉంటున్నాయి. దీనికి తోడు ఏసీడీ చార్జీలు వేలల్లో రావడంతో వినియోగ దారులు అయోమయానికి గురవుతున్నారు. ఇదేమిటని అడిగితే.. ఏసీడీ బిల్లు కట్టాల్సిందేనని లేదంటే కరెంటు కట్ చేస్తామని విద్యుత్ సిబ్బంది బెదిరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ వినియోగదారులకు షాక్

ప్రభాతవార్త, కరకగూడెం

కొందరికి ఉచితంగా ఇచ్చిగృహవినియోగదారులకు వేలాదిరూపాయల బిల్లులు వేసి ఆ డబ్బులను ఇలా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా బిల్లులు వేస్తే పేదోడి ఇంట్లో మళ్లీ బుడ్డిదీపం గతి పట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని ప్రజలు మండి పడుతున్నారు".. వేయడం వల్ల సాధారణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.నెలనెల రీడింగ్ తీసుకోవాల్సి న

**ఏసీడీ పేరిట ట్రాన్స్‌కో వసూళ్లు**

**రెండు నెలల అడ్వాన్స్ పేరుతో బాదుడు**

**అడ్డగోలు చార్జీలతో లబోదిబోమంటున్న వినియోగదారులు**



# గిరిజన బిడ్డలకు ఇంటర్‌తో జేఈఈ నీట్ శిక్షణ

**భద్రాచలం ప్రభాతవార్త:** గిరిజన బిడ్డలను ఉన్నత రంగంవైపు మళ్లించేందుకు మాస్టర్ ప్లాన్ అమలు చేస్తున్నారు. ఇంటర్ పూర్తి కాగానే గిరిజన బిడ్డలను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా స్థిరపడేందుకు గురుకుల పిల్లలకు తగిన తర్ఫీదు ఇస్తున్నారు. గిరిజన గురుకుల సొసైటీ హైదరా బాద్ ఇందుకోసం ప్రత్యేక సూచనలు, సలహాలు అందజేస్తుండగా.. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశాలతో గురు కులాల్లో జేఈఈ మెయిన్స్, నీట్ శిక్షణ విజయ వంతంగా సాగుతోంది. ఇప్పటికే జేఈఈ మెయి న్స్ ఎంట్రన్స్ పరీక్షలు ప్రారంభం కాగా, ఈ పరీక్ష లో విజయం సాధించేలా గిరిజన గురుకులం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కొనసాగుతుంది.

**నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన**

**నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

**భద్రాచలం గురుకులంలో సక్సెస్‌ఫుల్‌గా ప్రోగ్రాం**

భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో రెండేళ్ల నుంచి.. ఈ తరహా విద్యా విదానం సక్సెస్‌గా అమలవుతోంది. ఈ కళాశాలలో జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్ష కోసం ప్రత్యేకంగా నియమించిన సబ్జెక్ట్ అసోసియేట్‌స ద్వారా విద్యార్థునిలకు తర్ఫీదు ఇస్తున్నారు. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు జేఈఈ మెయిన్స్ పరీక్షలు జరుగనున్నాయి. ఇప్పటికే పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థినిలు ఆ ఎంట్రన్స్ పరీక్షలు రాణించేలా ప్రణాళికాబద్ధంగా వారికి శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం వీరికి ప్రత్యేక కంప్యూటర్లను సైతం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పకడ్బందీగా క్లాసులు నిర్వహిస్తున్నారు. భద్రాచలం గిరిజన గురుకుల





## జవహర్ నవోదయ విద్యాలయంలో ఫుడ్ పాయిజన్

**అస్వస్థతకు గురైన విద్యార్థులు**

**ఆస్పత్రికి తరలింపు**

**విద్యాలయంలో మొత్తం 500 మంది విద్యార్థులు**

కూసుమంచి, జనవరి 27, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు

## సీపీఐకి విజయాబాయి రాజీనామా

**30న పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి హాజరు**

వైరా, ప్రభాతవార్త

వైరా నియోజకవర్గానికి చెందిన సీపీఐ నాయకురాలు విజయాబాయి ఆ పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు. గత ఎన్నికల్లో వైరా నియోజకవర్గం నుండి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె తాజాగా పొంగులేటికి జై కొట్టారు. ఈ నెల 30న మధిర నియోజకవర్గ



## అలరించిన కలెక్టర్ సతీమణి గౌతమి నృత్య ప్రదర్శన

**ముగిసిన శ్రీభక్తరామదాసు 390వ జయంతి ఉత్సవాలు**



15లో..

## తహసీల్దార్ల బదిలీలు

2లో..

## విద్యుత్ వినియోగదారులకు షాక్

(మొదటి పేజీ తరువాయి..)

సిబ్బంది నెల దాటిన తరువాత రీడింగ్ తీయడంతో వినియోగదారుడిపై అదనపు చార్జీలు పడుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రతినెల వచ్చే బిల్లుతో సంస్థ ఏసీడీ పేరుతో అదనపు బిల్లులు బాదుతున్నారు.ఏసీడీ అంటే ఏమిటి ఇది ఎందుకు వేశారో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. విద్యుత్ వినియోగ దారులకు ఆ శాఖ విధించే అదనపు చార్జీలతో సతమతం అవుతున్నారు.ఏసీడీ పేరుతో అదనపు బిల్లులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అడ్డగోలు కరెంటు బిల్లులతో షాక్‌కు గురవుతున్నారు.జనవరిలో జారీ చేసిన బిల్లులు ఏసీడీ డ్యూ పేరుతో రూ.వేలల్లో బిల్లులు ఇప్పటికే ఫిక్స్‌డ్ చార్జీలు,కస్టమ్ చార్జ్,ఈడీ అదనపు చార్జీల పేరుతో బిల్లులు ఎడా పెడా బాదుతున్నారు.ఒక్కొక్క బిల్లుపై రూ.100 నుంచి రూ.150 వరకు అదనపు చార్జీలు వేస్తున్నారు.విద్యుత్ బిల్లులో ఏసీడీ అదనపు చార్జీలు వేస్తుండడంతో మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ లైన్‌మెన్‌లను,బిల్లింగ్ ఆపరేటర్లను స్థానిక ప్రజలు నిలదీస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

**5,100 విద్యుత్ కనెక్షన్‌లు..**

కరకగూడెం మండల పరిధిలో విద్యుత్ కనెక్షన్‌లు మొత్తం5,100 ఉన్నట్లు విద్యుత్‌శాఖ రికార్డులు చెబుతున్నాయి.ఇందులో గృహ విద్యుత్ సర్వీసులు 3,100 ఉండగా,వాణిజ్య సర్వీసులు 300 ఉన్నాయి.వ్యవసాయ సర్వీసులు 1,620 ఉన్నాయి.ఈ సర్వీసులన్నింటికీ 24 గంటలపాటు విద్యుత్ సరఫరా అవుతుంది.ఈ సర్వీసులున్న వారంతా వినియోగిస్తున్న యూనిట్ల మేరకు సుమారు రూ.12.లక్షల వరకు ఆదాయం విద్యుత్ శాఖకు సమకూరుతుంది.

**డిపాజిట్లు కింద ఏసీడీ చార్జీలు..**

ఏడాది కాలంలో వినియోగదారులు వాడుతున్న సరాసరి యూనిట్లను లెక్కించి రెండు నెలల బిల్లును డిపాజిట్ కింద అదనపువినియోగ ధారవత్ (అడిషనల్ కన్జమ్షన్ డిపాజిట్,ఏసీడీ)ను జనవరి బిల్లులో చూపించారు.దీనిని ఫిబ్రవరి బిల్లుతో పాటు కలిపి చెల్లించాల్సి ఉంటుంది.ఏసీడీ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి రెగ్యులరైజేషన్ నెంబర్ 6 ప్రకారం విధించారు.వినియోగ దారుడు తమ సర్వీసు తీసుకునే సమయంలో కిలోవాట్‌కు రూ.200ల చొప్పున సెక్యూరిటీ డిపాజిట్ చెలించాల్సి ఉంటుంది.తదుపరి వారు వాడుకునే యూనిట్ల ప్రకారం ఏసీడీని లెక్కిస్తారు.దీని నుంచి ఎసిడి మినహాయించి మిగిలిన మొత్తాన్ని వారి బిల్లులో ఏసీడీగా చూపిస్తారు.ఈ డిపాజిట్‌పై ఏడాదికి ఒకసారి రిజర్వ్ బ్యాంక్ రేట్ల ప్రకారం వడ్డీ లెక్కించి వినియోగ దారుల బిల్లులో జమ చేస్తారు.ఈ డిపాజిట్ సర్వీస్ రద్దు చేసుకున్నప్పుడు తిరిగి చెల్లిస్తారు.

**అవగాహన లేకుండానే అదనపు బాదుడు..**

నెలవారి వాడకాన్ని రూ.వందల్లో బిల్లు వస్తే ఏసీడీ పేరిట రూ.వేలల్లో వస్తున్నాయి.దీంతో కొత్త రకం చార్జీలు ఎందుకు చెల్లించాలని ప్రశ్నిస్తున్నారు.ఏసీడీ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు.ఉదాహారణకు మండలంలో అనేకమంది అద్దెకు ఉంటున్నారు.ఈ చెల్లింపులపై అద్దెదారులు యజమానుల మధ్య వివాదాలు సైతం తలెత్తుతున్నాయి.

**ఏసీడీ బిల్లు రూ.1818 పైన వచ్చింది**

నా పేరు మొహమ్మద్ రఫీ కరకగూడెం మండలం.మాకు రెండు మీటర్లు ఉన్నాయి.ఏసీడీ పేరుతో ఒక మీటర్‌కు రూ.1818.రాగా,రెండోవ మీటర్‌కు 1550.అదనంగా వచ్చింది.ఇప్పటికే పెంచిన చార్జీలు చెల్లించడం ఇబ్బందిగా ఉంది.అసలు తమతో ఎలాంటి చర్చలు జరపకుండా ఇంత మొత్తంలో బిల్లులు వేయడం ఏంటి?..ఈ రకంగా కరెంటు బిల్లులు ప్రజలపై బలవంతంగా రుద్దడం సరైందికాదు,ప్రభుత్వం బిల్లులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి.

## గిరిజన బిడ్డలకు ఇంటర్‌తో జేఈఈ, నీట్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

ముందస్తు పరీక్షలు జరిపి విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీస్తున్నారు. వారిలో ఆలోచన దృక్పధాన్ని అలవాటు చేసి పరీక్షలు నిర్వహిస్తూ వారిలో పరీక్ష భయాన్ని పోగొడుతున్నారు. ముందస్తు పరీక్షలు జరిపి విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీస్తున్నారు. వారిలో ఆలోచన దృక్పధాన్ని అలవాటు చేసి పరీక్షల్లో రాణించేలా వారిని ధీటుగా తయారు చేస్తున్నారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన బాలికలు గత ఏడాది ఎన్.ఐ.ఐ.టిలో మూడు సీట్లు సాధించడం గమనార్హం. ఇదే కాకుండా పేరుపొందిన యూనివర్సిటీలో కూడా ఈ కళాశాల విద్యార్థినులు సీట్లు సంపాదించడం విశేషం. నేపాల్, ముంబాయి, గుజరాత్, ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్ తదితర పట్టణాల్లో ఉన్న యూనివర్సిటీలో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలకు చెందిన గిరిజన పిల్లలకు సీట్లు లభించడం ఇక్కడి ప్రత్యేకత అర్థం చేసుకోవచ్చు, అగ్రికల్చర్ యూనివర్సిటీలో కూడా గత ఏడాది ఆరు సీట్లు భద్రాచలం గిరిజన గురుకులం కళాశాల పిల్లలకు లభించడం జరిగింది. భద్రాచలం ఐటిడిఏ ఏపీఓ జనరల్, ఆర్‌సిఒ డేవిడ్‌రాజ్ ఈ కళాశాలపై పూర్తి దృష్టి సారించి, విద్యార్థినిలు పై స్థాయి చదువుల్లో రాణించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తూ వస్తున్నారు. గిరిజన గురుకుల సొసైటీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, గురుకులం ఓఎస్‌డి ఆపరేషన్స్ రంగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ కిషోర్ ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేస్తూ, గిరిజన బిడ్డలు జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్షల్లో రాణించేందుకు, మానటింగ్ చేస్తూ, ప్రత్యే చర్యలు తీసుకుంటున్నారు. ఐటిడిఏ ఏపీఓ జనరల్, ఆర్‌సిఓ జేఈఈ మెయిన్స్ తరగతులను పరిశీలించి, మాట్లాడుతూ.. భద్రాచలం గిరిజన కళాశాలలో నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్ష తరగతులను భద్రాచలం ఐటిడిఏ ఏపీఓ జనరల్, ఆర్‌సిఓ డేవిడ్ రాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థినిలను అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక బద్ధంగా గిరిజన విద్యార్థులకు చక్కని కోచింగ్ ఇవ్వాలని సూచించారు. తప్పకుండా జేఈఈ మెయిన్స్, నీట్ సీట్లను ఎక్కువగా పొందాలని కోరారు. తమ తరపున ఎటువంటి సహకారం కావాలన్నా అడగాలని, విద్యా ప్రగతికి ఎటువంటి సహకారమైనా అందిస్తామని సూచించారు. గిరిజన విద్యార్థినిల ప్రగతికి ఇటువంటి తరహా శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

## లబ్దిదారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**చింతకాని, జనవరి 27, ప్రభాతవార్త :**

దళిత బంధు యూనిట్లు సద్వినియోగం చేసుకొని లబ్దిదారులందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించాలని లబ్దిదారులకు శుక్రవారం సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చింతకాని మండలం వందనం గ్రామంలో దళితబంధు పథకం లబ్దితో చేపట్టిన యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వందనం గ్రామంలో దళితబంధు లబ్దిదారులకు నిర్వహిస్తున్న డెయిరీ, ట్రాక్టర్, ట్రాలీ ఆటో, మెడికల్, ఎలక్ట్రికల్, సెంట్రింగ్, మొబైల్ క్యాంటీన్ యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. నిర్వహణ ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెయిరీ యూనిట్లను ఎప్పటికప్పుడు పశుసంవర్ధక శాఖ వైద్యులు పర్యవేక్షించాలని, లబ్దిదారులకు పాటించవల్సిన సలహాలు, సూచనలు తెలియచేయాలన్నారు. అనంతరం నర్సింహాపురం గ్రామంలో ట్రాన్స్‌పోర్ట్ యూనిట్లకు సంబంధించిన హార్వెస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులతో ప్రభుత్వం దళితులు అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ పథకంతో ఆర్థికంగా స్థిరపడాలని లబ్దిదారులు నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, నర్సింహారావు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ సిద్దార్థ్ విక్రంసింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి వేణుమనోహర్, వందనం మండల ప్రత్యేక అధికారి శిరీష, జిల్లా రవాణా శాఖ అధికారి టి కిషన్‌రావు, పంచాయిరాజ్, ఇఇ కెవికె శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ మంగిలాల్, గ్రామ సర్పంచ్ సునీత, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐకి ప్రాథమిక విజయాబాయి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి..)

పరిధిలోని బోనకల్‌లో జరుగనున్న పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకానున్న ఆమె అంతకుముందే సీపీఐకి రాజీనామా చేస్తూ తన లేఖను పార్టీ కార్యదర్శి పోటు ప్రసాద్‌కు అందజేశారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి..)

తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మొదట పది మంది వాంతులతో అస్వస్థతకు గురి కాగా, తరువాత ఒక్కొక్కరుగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థులను వెంటనే విద్యాలయ ప్రాంగణంలోని చికిత్స దార్ మెట్రికి తరలించారు. 25 మంది విద్యార్థులకు వైద్యులు




చికిత్స అందిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల తర్వాత రాత్రి భోజనం తిన్నప్పటి నుంచి విద్యార్థినులకు వాంతులు, మొదలయ్యాయి. కానీ దానిని యాజమాన్యం సీరియస్‌గా తీసుకోలేదు. అయితే వాంతులతో విద్యార్థినులు తీవ్రంగా నీరసించిపోవడంతో సిబ్బంది చికిత్స కోసం హుటాహుటిన డార్మెట్రీకి తరలించారు. ఉదయం టిఫిన్‌లో ఏమైనా పురుగులు పడ్డాయా లేదా రాత్రి తినే అన్నంలో ఏమైనా ఫుడ్ పాయిజన్ అయ్యిందా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇటీవల పండుగ సెలవులకు వెళ్లిన పిల్లలు హోం ఫుడ్స్ తీసుకొచ్చినట్లు గుర్తించారు. విద్యార్థులకు తీవ్రంగా కడుపునొప్పి వస్తుండటంతో కడుపును గట్టిగా పట్టుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. విద్యార్థుల రోధనలతో డార్మెట్రీ ప్రాంగణం అంతా మిన్నంటాయి. విద్యాలయ ప్రిన్సిపాల్ చంద్రబాబు పిల్లలకు అస్వస్థతకు లోనైన విషయం నిజమేనన్నారు. ఇటీవల పిల్లలు పండుగకు వెళ్లి అయిల్ ఫుడ్స్ తీసుకొని వచ్చారని, వాటి వల్లే అలా జరిగిందన్నారు. విద్యాలయంలో మొత్తం 500 మంది విద్యార్థులు ఉన్నారని చెబుతున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాలయానికి చేరుకుంటున్నారు.

## తహసీల్దార్ల బదిలీలు

**కొత్తగూడెం, జనవరి 27 – ప్రభాతవార్త:**

జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లను బదిలీ చేస్తూ శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వాపురం తహసీల్దార్ సురేష్‌కుమార్‌ను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. కలెక్టరేట్‌లో ఉన్న ఎంఎ రాజును అశ్వాపురంతహసీల్దార్‌గా బదిలీ చేశారు. అశ్వారావుపేట తహసీల్దార్ సీహెచ్ ప్రసాద్‌ను బదిలీపై పినపాకలో నియమించారు. జూలూరుపాడు తహసీల్దార్ లూథర్ విల్సన్‌ను అశ్వారావుపేటకు బదిలీ చేశారు. కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా ఉన్న శారదను జూలూరుపాడుకు, టేకులపల్లి తహసీల్దార్ కేవీ శ్రీనివాస్‌ను, భద్రాచలం డీఏవో కార్యాలయంలో పనిచేస్తున్న శేషగిరిని, లక్ష్మీదేవిపల్లి నాయబ్ తహసీల్దార్ అంజద్‌పాషాను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

**ఏటూర్‌నాగారం, జనవరి 27, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏటూర్‌నాగారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేయడం జరిగింది. ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సీఐటియూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ హజరై మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కల్పించాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ రద్దు చేసి పోషన్ ట్రాకర్ యాప్ మాత్రమే ఉంచాలని డిమాండ్ చేశారు.2017 నుంచి పెండింగ్‌లో వున్న టీఏ, డీఏలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్‌లో రాత పూర్వక రిపోర్ట్ రాత పూర్వకరంగా రిపోర్ట్‌లో ఏదో ఒకటి మాత్రమే చెప్పాలని అన్నారు. మినీ సెంటర్స్‌ను జనాభా ప్రాతిపదికతతో సంబంధం లేకుండా ప్రతి మినీ కేంద్రాన్ని మెయిన్ సెంటర్‌గా చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న గ్యాస్ బిల్లులు, ఇంటి అద్దెలు, ఆరోగ్య లక్ష్మీ, బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల స్టాక్ ఒకేసారి వేయాలని, నాణ్యమైన కోడిగుడ్లు, ఇవ్వాలన్నారు. ధర్నా అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూరమ్మ, పార్వతి, చిన్నక్క, వి.మాధవి, పి. సుగుణ, వై. విజయలక్ష్మీ, పి.లలిత, ఇ. వెంకటేశ్వరి, సమ్మక్క, బాగ్య, నిర్మల, ఆదిలక్ష్మీ, రుక్మిణి, సరిత, రజిత, రమ పాల్గొన్నారు.

# కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ఆందోళన



కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త): కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని, న్యాయవరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. డిమాండ్లతో కూడిన మెమొరాండంను సీడీపీవోకు అందజేశారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులతో సమానంగా అంగన్వాడీలకు వేతనాలను చెల్లించాలని, వేసవి సెలవులను మంజూరు చేయాలని, ఆసరా, కళ్యాణలక్ష్మీ పథకాలను అంగన్వాడీ కుటుంబాల్లోని లబ్దిదారులకు అందజేయాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించని యెడల మార్చి మొదటి వారంలో ఆందోళనలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు కూడా కల్పించాలని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి ఉప్పతల వెంకన్న, టీ.పద్మావతి, వి. స్వరూప, ఎల్.సుజాత, వి.సరిత, అహల్య, దేగమాంబ, బి.స్వరూప, పద్మ, ఎస్‌కె సొందుబి పాల్గొన్నారు. కాగా ఈ ఆందోళన కార్యక్రమానికి జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ సంఘీభావం తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీడీవో గుప్తా



కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ముచ్చర్లలో ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా శుక్రవారం సందర్శించారు. శిబిరం నిర్వహణ, ప్రజల హాజరు, సిబ్బంది పనితీరును, కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ వివరములను ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్వైజర్ నరేంద్రనాయక్, ఏఎన్ఎంలు చంద్రిక, భూలమ్మ తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని ముచ్చర్ల, బర్లగూడెం గ్రామాలలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 1656 మందికి కంటి పరీక్షలు చేసి 332 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన, నేత్రవైద్య సహాయక నిపుణులు రాజశేఖర్, సంపూర్ణ తెలిపారు.

## ఊట్కూరులో సీసీ రోడ్లు, కల్వర్టులను నిర్మించండి



కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, లింకు సీసీ రోడ్లు, గ్రామపంచాయితీ ఆఫీస్ నుండి పాటిమీద వరకు ఊట్కూరు చెరువుకు వెళ్ళే రోడ్డు, కల్వర్టు మరమ్మత్తులు కొరకు నిధులు మంజూరు చేసి సహకరించాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌ను బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొనకంచి శంకర్‌రావు, ఏపూరి పాపారావులు కోరారు. శుక్రవారం కలిసి ఈ మేరకు లిఖితపూర్వకంగా విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఐసిడిఎస్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 27, (ప్రభాతవార్త): సమాజంలో భావిభారత పౌరులను తీర్చిదిద్దేది అంగన్వాడీ కేంద్రాలేనని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువుల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఐసిడిఎస్ పరిరక్షణయే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కేంద్రాల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, చట్టబద్ధత సౌకర్యాలు, కనీస వేతనం ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కుంట ఉపేందర్, మల్లయ్య, నాగన్న, సరోజ, హిమబిందు, మల్లికాంబ పాల్గొన్నారు.

## ఎఎస్సై సాంబశివరావుకు సన్మానం




తల్లాడ, జనవరి 27, (ప్రభాతవార్త): తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్సైగా ఇటీవల పదోన్నతి పొందిన సాంబశివరావును తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాదరావు శుక్రవారం సన్మానించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎఎస్ఐను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఈ ప్రాంత ప్రజలకు విధి నిర్వహణలో సేవలు అందించి పదోన్నతి పొందడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లికార్జునరావు, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక, బిల్లుపాడు గ్రామాలలో కంటి వెలుగు



తల్లాడ, జనవరి 27, (ప్రభాతవార్త): మండల పరిధిలోని పినపాక, బిల్లుపాడు గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాకలో కంటి చూపు స్పష్టంగా కోల్పోయిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కళ్లజోళ్ళు పంపిణీ చేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహార్ ఆధ్వర్యంలో కంటి వెలుగు వైద్యులు డాక్టర్ రితూజా, డాక్టర్ ప్రియదర్శిని, సీహెచ్ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అవసరం



మహబూబాబాద్ రూరల్, జనవరి 27, (ప్రభాతవార్త): పేద విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేస్తుంటారని ఇలాంటి సందర్భంలో పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ లచ్చిరాం అన్నారు. శుక్రవారం అయోధ్య గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు హర్షిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన హెచ్. కృష్ణ, వెంకటేష్ సహకారంతో సర్పంచ్ కోల సత్యం, జినక నాగయ్యలు సౌండ్ బాక్స్‌ను పంపిణీ చేశారు.

# నేరాలు-దారుణాలు

## భద్రాద్రి జిల్లాలో పలువురు తహసిల్దార్ల బదిలీ

ఇల్లెందు, (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలువురు తహసిల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వాపురం తహసిల్దార్ వి.సురేష్‌కుమార్ కలెక్టరేట్‌లోని ప్రోటోకాల్ తహసిల్దార్‌గా బదిలీ అయ్యారు. అక్కడ పనిచేసే ఎం.ఏ.రాజు అశ్వాపురం తహసిల్దార్‌గా బదిలీ అయ్యారు. అశ్వారావుపేట తహసిల్దార్ సీహెచ్ ప్రసాద్ పినపాక బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు అధనపు బాధ్యతలతో పనిచేస్తున్న కరకగూడెం తహసిల్దార్‌కు అధనపు బాధ్యతల్ని తొలగించారు. జూలూర్‌పాడు తహసిల్దార్ జి.లూథర్ విల్సన్ అశ్వారావుపేట తహసిల్దార్‌గా నియామకమయ్యారు. కలెక్టరేట్‌లో ఇ-సెక్షన్ సూపరిండెంట్‌గా పనిచేసే ఆర్.శారదను జూలూర్‌పాడు తహసిల్దార్‌గా నియామకమయ్యారు. టేకులపల్లి తహసిల్దార్ కెవీ శ్రీనివాసరావు కలెక్టరేట్‌లోని ఈ-సెక్షన్ సూపరిండెంట్‌గా నియామకమయ్యారు. ములకలపల్లి తహసిల్దార్ ఎల్.వీరభద్రం టేకులపల్లి తహసిల్దార్‌గా నియామకమయ్యారు. భద్రాచలం డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేసే సీహెచ్ శ్రీనివాసరావును ములకలపల్లి తహసిల్దార్‌గా నియమించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో పనిచేస్తున్న నయాబ్ తహసిల్దార్ ఎస్‌కె అమ్జద్‌పాషాను భద్రాచలం డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమించారు. బదిలీ ఉత్తర్వులు అందగానే తమ చార్జీని అప్పగించి కేటాయించిన విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రముఖ నటి జమున మృతి తీరని లోటు

కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త): ప్రముఖ నటి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, అపర సత్యభామ కళాభారతి జమున ఇక లేరన్న వార్త నన్ను కలచి వేసిందని ఖమ్మం వికాస వేదిక అధికార ప్రతినిధి కొత్తపల్లి కృష్ణారావు శుక్రవారం అన్నారు. ఆవిడతో తనకు ఎంతో అనుబంధం ఉందని ఆమె 87వ జన్మదినం సందర్భంగా శాలువా కప్పి సత్కరించడం జరిగిందన్నారు. ఆ సంఘటన తన జీవితంలో ఒక మరుపురాని అనుభూతిగా మిగిలి పోతుందని కొత్తపల్లి కృష్ణారావు ప్రభాతవార్తకు తెలిపారు. ఆవిడ ఆత్మకు సద్గతులు కలగాలిన వైకుంఠప్రాప్తి చేకూరాలని ప్రగాఢ సంతాపం తెలిపారు. జమున మృతి తీరని లోటని పేర్కొన్నారు.

## నేడు సదరం క్యాంపు స్లాట్ బుకింగ్

మహబూబాబాద్, జనవరి 27, (ప్రభాతవార్త): జిల్లా వ్యాప్తంగా సదరం క్యాంపుల కోసం స్లాట్ బుకింగ్ నేడు అన్ని మీసేవా కేంద్రాలలో మధ్యాహ్నం 12:30 ని॥లకు చేసుకోవాలని సంబంధిత స్లాట్ బుకింగ్ చేసుకోని ఫిబ్రవరి మాసంలో సదరం క్యాంపులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ప్రగతిశీల మహిళా సంఘం సమావేశం వాయిదా



మహబూబాబాద్ రూరల్, జనవరి 27, (ప్రభాతవార్త): ఇటీవల జిల్లా కేంద్రంలోని ఈ నెల 28, 29 తేదీలలో రాష్ట్ర స్థాయి ప్రగతిశీల మహిళా సంఘం సమావేశాలు నిర్వహించాలని అనుకున్నప్పటికీ కొన్ని కారణాల వలన వాయిదా పడిందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వచ్చే నెల 7, 8 తేదీలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు ప్రజాస్వామిక వాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గుజ్జు కృష్ణవేణి, భట్టు భిన్నమ్మ, ప్రమీల, మంజుల, శృతి, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి అవగాహన

మహబూబాబాద్, జనవరి 27, (ప్రభాతవార్త): అనేక సంవత్సరాలుగా మున్సిపాల్టిలో కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించేందుకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి తెలిపారు. శుక్రవార మున్సిపల్ కార్యాలయంలో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, రీజినల్ కార్యాలయం వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో నిధి ఆప్కే నికట్ కార్యక్రమం చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తగు సలహాలు, సూచనలు చేశారు.

# అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమార్ చేశారు. సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం మర్లపాటి రేణుక అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలో నిర్మాణ దశలో ఉన్నటువంటి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కొరకు ధరఖాస్తు చేసుకున్న పేదలందరిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరికి ఇండ్లు కేటాయించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం హామీ మేరకు ఖాళీ స్థలం ఉన్న పేదలకు ఇండ్ల నిర్మాణం కొరకు రూ.5లక్షలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.కుసుమ, యు.జ్యోతి, జీవనజ్యోతి, ఎన్.నాగరాజు, ఎస్‌డీ ఫిరోజ్, లక్ష్మీకాంత్, చేగుండి శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్‌లకు గ్రాడ్యూచట్టాన్నిఅమలు చేయాలి



**చర్ల, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్‌లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుచట్టాన్ని అమలు చేయాలని, టీచర్‌కు రూ.6లక్షలు, హెల్పర్‌లకు రూ.4లక్షలు తగ్గకుండా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. అంగన్‌శాడీ టీచర్లల ధర్నాలు పాల్గొని మాట్లాడారు. బిఎస్ రామయ్య భవన్ నుండి చర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు ప్రదర్శన నిర్వహించి ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ .. అంగన్‌వాడీ కేంద్రాల్లో భాగ్యలక్ష్మి పథకం కింద అందిస్తున్న భోజనానికి తల్లులకు మెనూ చార్జీ రోజుకు రూ.10 పెంచాలని, పిల్లలకు రూ.5 పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి గ్యాస్ బండ చేరడానికి అయ్యే ఖర్చుతో సహా మొత్తం డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలని, లేదాగ్యాస్ బండను ప్రభుత్వంనేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాణ్యమైన కందిపప్పును సరఫరా చేయాలని, ఐసీడీఎస్‌ను ప్రభుత్వ శాఖగా గుర్తించాలని, ప్రభుత్వ కేటాయింపులు పెంచాలని, ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరించే విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను రద్దు చేయాలని, పనిభారాన్ని తగ్గించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం మార్చి 1,2,3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ఈ లోగా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీడీపీవో చైతన్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ రాధాకుమారి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల, సీఐటీయూ మండల న ఆయకులు శ్యామల వెంకటేశ్వర్లు, బాలాజీ , ప్రాజెక్టు నాయకురాలు పీ.నాగమణి, స్వరూప, కమల, మనోహరి, సావిత్రి, చిలకమ్మ, విజయలక్ష్మి, కృష్ణవేణి, భానుమతి, పుష్ప, త్రివేణి, నాగమణి, జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యలక్ష్మి మెనూ బిల్లులు పెంచాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకం క్రింద అందిస్తున్న తల్లుల భోజనానికి మెనూ ఛార్జీ రూ.10లు చెల్లించాలని, పిల్లలకు అందించే భోజనానికి రూ.5 పెంచాలని సీఐటీయూ జిల్లా అద్యక్షుడు కే.బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలలోని మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రస్తుతం మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్ రేటు అధికంగా ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకం అమలు చేయడం, ఆర్థిక భారం పడుతుందని ఆయన అన్నారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ గ్యాస్ కొనుగోలుకు రూ.350 అదనంగా ఖర్చు భరించాల్సి వస్తుందని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మెనూ చార్చీలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పును సరఫరా చేయాలని, ఐసీడీఎస్‌ను ప్రభుత్వ శాఖగా గుర్తించాలని, ప్రైవేటీకరించే విధానాలను మానుకోవాలని, టీచర్‌లకు, హెల్పర్‌లకు గ్రాడ్యూటీ, రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐసీడీఎస్ సీడీపీవో సలోమికి అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ యూనియన్ నాయకురాళ్ళు కమలాదేవీ, బుచ్చమ్మ, గజలక్ష్మి, కృష్ణవేణి, రమణ, సృజన, రాజేశ్వరి, విజయలక్ష్మి, బేబి, తదితరులు పాల్గొన్నారు.

# “వాయిస్‌ఫర్ గర్ల్స్”లో విద్యార్థినిలకు అవగాహన



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలల్లోవాయిస్ ఫర్ గర్ల్స్ అనే కార్యక్రమాన్ని ఐటిడిఏ జీసీడీవో అలివేలు మంగమ్మ, దుమ్ముగూడెం మండల క్యాంపు ఇంచార్జ్ డీ.నాగమణి, ఏటిడివో నర్సింహారావు, శుక్రవారం ప్రారంభించారు. మండల పరిధిలోని కే.రేగుబల్లి 1,కే.రేగుబల్లి 2, మంగవాయిబాడువా, గౌరవరం, తదితర గ్రామాలలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌కు చెందిన పరిచయ సంస్థ నిర్వహక సభ్యులు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలికలకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వారు తెలిపారు. నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు బాలికలపై జరుగుతున్న దాడులను ఏ విధంగా ఎదుర్కొనాలి, సమస్యలు వస్తే ఏ విధంగా పరిష్కరించుకోవాలి.. ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు నేటి నుండి 10 రోజుల పాటు బాలికలకు అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో 7,8,9 తరగుతులు చదువుతున్న విద్యార్థినిలకు ఈ అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణకు ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సుబ్బారావుపేట సర్పంచ్ పర్సా చిన్నారావు, ఎంపీటీసీ సోడి తిరుపతిరావులు తెలిపారు. మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామపంచాయతీకార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగార్జున్, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.




## వ్యవసాయానికి విద్యుత్ కోతలు లేకుండా చూడాలి



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గంలోని అత్యధిక మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని వ్యవసాయానికి కావాల్సిన విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ అధికారులు విఫలం చెందుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ రావుపల్లి రాంప్రసాద్ విమర్శించారు. నియోజకవర్గంలో వందలాది ఎకరాల్లో మిరప, పత్తి సాగు చేస్తున్న రైతాంగానికి సకాలంలో విద్యుత్ షరఫరా చేయకపోవడం ద్వారా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే విద్యుత్ సరఫరాలో అంతరాయం వలన చాలా ప్రాంతాల్లో రైతులు పంట పొలాలకు నీరు అందక నానా ఇబ్బందులు పడుతూ వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అన్న ప్రభుత్వం మాట నిలబెట్టుకొని నాణ్యమైన విద్యుత్ అంతరాయం లేని సరఫరా చేసి నియోజకవర్గంలోని రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.

## పరీక్షలపై అవగాహన కల్పించిన బిజేపీ నేతలు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా స్థానిక అశోక్ నగర్ కాలనీలో సిద్ధార్థ హై స్కూల్ నందు బిజేపీ భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెయింట్ ఆర్ట్ పరీక్షలు నిర్వహించి మోదీ ప్రసంగాన్ని విద్యార్థులకు వినిపించారు. పరీక్షలలో ఎలా రాయాలో తన అనుభావాలను విద్యార్థులకు భారత ప్రధాని ప్రసంగం ద్వారా వివరించారు. పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశ్రారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజుబెహరా, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు,జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్ పాల్గొనగా మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, నాయకులు బోడ సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లివెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఉపేందర్, బిజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, బిజేవైఎం మండల అధ్యక్షుడు అన్నం హరీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జయరాజు, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నంసాయిలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథుని మందిరంలో అన్నదానానికి రూ.50వేల విరాళం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్ నందు గల శ్రీసాయిబాబా వారి ఆలయంలో జరుగు అన్నదాన కార్యక్రమానికి హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న జనమంచి సుబ్రహ్మణ్యశర్మ కుటుంబ సభ్యుల చేతులమీదుగా రూ.36,500 విరాళం, తిరుపతిరెడ్డి, పాషా, బాచినేని రామకృష్ణలు రూ.10వేలను ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్,మాజీ అధ్యక్షులు కురిచేటి శ్రీనివాస్‌లకు అందజేశారు. విరాళం అందించిన దాతలను శాలువాలతో సత్కరించి బాబా వారి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేఘశ్రీ హాస్పిటల్‌లో వైద్యం పొందిన వారికి సీఎం సహాయనిధి

### -బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మెరుగైన వైద్యసేవలు-మేఘశ్రీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు టి వపన్‌కుమార్



***బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త :***
బోనకల్ మండల కేంద్రంలో బత్తినేని ఛారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మేఘశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల ప్రజలకు గత 2సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నామని, మేఘశ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టీ వపన్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బత్తినేఇన చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మండల కేంద్రంలో మేఘశ్రీ హాస్పిటల్స్‌ను స్థాపించి రెండేళ్ళుగా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. నేటి వరకు మేఘశ్రీ హాస్పిటల్‌లో వైద్య సేవలు పొంది అర్హులైన వారికి ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ పండ్‌కు ధరఖాస్తులకు బిల్లులను అందజేస్తూ పథకం పొందేలా సహకరిస్తున్నామని తెలిపారు. మేఘశ్రీ హాస్పిటల్‌లో గత ఏడాది వైద్యసేవలు పొందిన వారికి బిల్లులు అందజేయగా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సందడి వెంకటలక్ష్మీ, బోనకల్ గ్రామానికి చెందిన కళ్యాణపు సుగుణమ్మలకు సీఎం సహాయనిధి నుండి ఒక్కొక్కరికి రూ. 45వేలు జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సిఫారుసుతో స్థానిక మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ సహకారంతో మంజూరైయ్యాయన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) భరోసా నింపుతుందని, రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి సీఎంఆర్‌ఎఫ్, రాష్ట్ర ప్రభుత్వం కొండంత ధైర్యాన్ని ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం సహాయనిధి నుంచి మరీన్ని నిధులు వెచ్చిస్తూ దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యధికమందిని ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్స్ నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, కుప్పల నిఖిల్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల కార్మికుల పిల్లల వర్క్ సైట్ స్కూల్స్‌ను ప్రారంభించిన కలెక్టర్

***భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:***
భూదాన్‌పోచంపల్లి మండలం పెద్దగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిద కుంట ప్రాంతంలో వర్క్ సైట్ స్కూలు కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ప్రారంభించారు. బూడిద కుంట ప్రాంతంలో ఐదారు ఇటుక బట్టీలు





ఉన్నాయి. వీరంతా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులు కాగా కూలి పని రీత్యా తల్లిదండ్రులతో పిల్లలు కూడా వారెక్కడికి వెళితే అక్కడికి వెల్లాసిందే. దీంతో వారి బంగారు భవిష్యత్తుకు బాటుల వేసే చదువులకు ఆటంకం కలుగుతుందని బట్టీల యజమానులు, పిల్లల తల్లిదండ్రుల వారి ఒడిస్సా మాతృభాషలోనే చదువుల చెప్పించేందుకు ఒడిస్సా టీచర్స్‌తో సముదాయంలో వర్క్ సైట్ పాఠశాలలను ఏర్పాటు చేసుకుని కలెక్టర్ చేత ప్రారంభం చేయించారు. మొత్తం 5 స్కూల్స్‌ను ఏర్పాటు చేశారు. దాదాపు 100 నుంచి 150 మంది పిల్లలు చదువు కోవడానికి అవకాశం కల్పించారు. ప్రతీ స్కూల్‌లో 25 నుంచి 30 విద్యార్థులు ఉనానరు. ఈ సందర్భంగా కలెక్టర్ స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఒడిస్సా భాషలో వారి పేర్లను, అభిరుచులను, స్కూల్ పని వేళలు, టీచర్ ఎలా చదువు చెబుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆక్టివిటీని తెలివితేటలను చూసి మురిసిపోయారు. పిల్లల చేత సరదాగా వారిని ప్రోత్సహించేందుకు చదువు పట్ల ఆసక్తిని కలిగించేందుకు ఒడిస్సా లాంగ్వేజ్‌లో పాటలు పాడించుకుని ఆనందంలో తేలిపోయారు. పిల్లలకు కాసేపు సరదగా పాఠాలు కూడా బోధించారు. బాగా చదువుకోవాలని, పరిశుభ్రంగా ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆసుపత్రి వైద్యులకు సూచనలు తెలియజేశారు. పిల్లలకు చర్మాలపై తెల్ల మచ్చలు రాకుండా ఉండేందుకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని వైద్యులకు ఆదేశించారు. పిల్లల చదువుత ఆరోగ్యం పట్ల ప్రత్యే శ్రద్ధ చూపాలని నిర్వాహకులను ఆమె కోరారు. ముఖ్యంగా పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని విద్యా సౌకర్యాలు



మెరుగుపరచాలని పిల్లలను ఇటుక బట్టీలలో పని చేయకుండా చూడాలని తహసిల్దార్, ఎంపీడీవో పాఠశాలను పరిశీలించాలని సూచించారు. అనంతరం ఆమే జగత్‌పల్లిలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరాబాయి, ఎండివో బాలశంకర్, ఎంపీఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జయశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఎంఓ డాక్టర్ యాదగిరి, పెద్దగూడెం సర్పంచ్ మన్నే పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే రవీంద్రనాయక్

***చింతపల్లి,27జనవరి, ప్రభాతవార్త:***
గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పాఈర్ట అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మన ఊరు, మన ప్రభుత్వం, మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం బోటిమీది తండా గ్రామంలో రూ.45లక్షలు,బోటిమీది తండాలో 25లక్షల సిసిరోడ్ల పనులను , 20లశ్రీల రూపాయల గ్రామ పంచాయితీ భవనానికి,అభివృద్ధి పనులకుశంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి,ఎంపిడివో రాజు,పంచాయితీరాజ్ ఏఈ జీవన్‌సింగ్, ఆర్ఐ యాదయ్య, నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ జ్యోతి చందర్‌నాయక్, ఉప సర్పంచ్ కిషన్ నాయక్,ఎంపిటిసి



నేనావత్ సునీత వసంత్‌నాయక్,చింతపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు దొంతం చందశేఖర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరి రవి,అండేకార్,అశోక్, నట్వ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

***చింతపల్లి,27జనవరి, ప్రభాతవార్త:***
మాల్ వెంకటేశ్వర నగర్‌లోగల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం డిండి మండలానికి చెందిన ఎర్రారాంతండా పరిసర ప్రాంత ప్రజలు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. స్వామివారి ఆశిస్సులతో అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ



పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కిషన్ బావోజి, పూజారి కృష్ణ బావోజి, జనరల్ సెక్రటరీ కేశ్యనాయక్, హరిలాల్, వైస్ చైర్మన్ కిషన్, కృష్ణ, సుందర్‌పాల్, గడిగ లింగంగౌడ్, జైపాల్ , శ్రీను,పాల్గొన్నారు.




## ఉచిత బ్లడ్ గ్రూపింగ్ శిబిరం ప్రారంభం



***బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త :***
ఆద్య మల్టీస్పెషాల్టి హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టికుంట్ల, బోనకల్ మండలంలో ఉచిత బ్లడ్ గ్రూపింగ్ శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి చలపతిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బి జాన్‌బి, ఎస్ఎంసి చైర్మన్ షాజహాన్, వాసిరెడ్డి మోహన్‌రావు, ఆద్య హస్పిటల్ సిబ్బంది వెంకటకృష్ణ, వారి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై తహాశీల్దార్‌కు వినతి



***బోనకల్, జనవరి 27, ప్రభాతవార్త :***
గోవిందాపురం ఏ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు రైతులతో కలిసి పలు గ్రామ సమస్యలపై మండల తహాశీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో చెరువు కింద పొలాలకు దారి లేక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని తహాశీల్దార్‌కు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. వెంటనే తమకు దండు దారి సర్వే చేసి హద్దులు చూపాలని తహాశీల్దార్ కు విన్నవించుకున్నారు. సర్పంచ్ బాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని తహాశీల్దార్‌కు తెలపడంతో వెంటనే సర్వే చేసి హద్దులు చూపుతామని తెలిపారని సర్పంచ్ భాగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోటు భాస్కర్‌రావు, వడ్డెబోయిన నాగేశ్వరరావు, ఉద్దండు షేక్ జన్నేం ఇస్రం ఉద్దండు, వక్కంతుల నారాయణరావు, బోబ్బళ్ళ ముక్కంటి శ్రీను, క్రిష్ణ, పాల్గొన్నారు.

## నాణ్యమైన మందులు అందించాలి



***నల్లగొండ అర్బన్,27జనవరి, ప్రభాతవార్త:***
నాణ్యమైన మందులు సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిరిపోలు కోరారు. శుక్రవారం పాత కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసినప్రిన్స్ ఫార్మసి మెడికల్ షాప్‌ను ప్రారంభించారు. మెడికల్ షాప్‌యాజమాన్యం వినియోగదా రులకు అందుబాటులో ఉండేలా సేవలు అందించాలని కోరారు.పట్టణ కేంద్రంలోని ప్రకాశంబజారులో 2వ బ్రాంచ్‌గా ఈషాపును ప్రారంభించినట్లు, 12శాతం డిస్కౌంటుతో మందులు అందించడబడతాయని , వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుముందు మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మాజి అధ్యక్షు లు అహ్మద్ సలీం, జాఫర్, జానిమియా, మహబూబ్ పాషా, పాల్గొన్నారు.




## కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించిన అధికారులు

చండ్రుగొండ, జనవరి 27 - ప్రభాతవార్త:



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న కంటి వెలుగుశిబిరాన్ని స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో అన్నపూర్ణలు పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలను చూశారు. కంటి పరీక్షలకు 18 సంవత్సరాలు నిండిన వారి నుంచి పై వయస్సు ఉన్న వారు అందరూ అర్హులని, కంటి పరీక్షకు వచ్చే ప్రతీ ఒక్కరూ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునంద సాయిబాబు, ఎంపీవో తులసీరాం, పంచాయతీ సెక్రటరీ ఉపేందర్, కంటి వెలుగు ఆప్తాలమిస్టు వెంకటసుబ్బలక్ష్మీ, డీఈవో నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

చుంచుపల్లి, జనవరి 27 - ప్రభాతవార్త:



మండలంలోని 4 ఇంక్లైన్ పంచాయతీకి చెందిన వజ్రపు సుబ్రహ్మణ్యం, రామవరం టూ ఇంక్లైన్ పంచా యతీకి చెందని మద్దెల లక్ష్మీలు అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ శుక్రవారం వారి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట గందం కల్పన, లావణ్య, గుంటి రాజశేఖర్, సంతోష్, వాసు, దాసరి అశోక్, సోమరాజు, రాజేశ్వరరావులు ఉన్నారు.

## సోషల్ మీడియా మండల కోఆర్డీనేటర్‌గా రాకేష్

నెల్లికుదురు, జనవరి 27, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డీనేటర్‌గా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన తవిశెట్టి రాకేష్‌ను నియమించినట్లు జిల్లా సోషల్ మీడియా కోఆర్డీనేటర్ సామ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడు తూ....తమపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకేండా అహర్నిషలు పార్టీ కార్యక్రమాలపై సోషల్ మీడియా వేదికగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామన్నారు. తన నియమకానికి సహకరించిన అగ్రనాయకులు మాజీ ఎంపి పొరిక బలరాం నాయక్,వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భరతచందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, నాయి ని సత్యపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్‌తోపాటు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయితీ పాలకవర్గ సమావేశం

మునుగోడు, జనవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామపంచాయితీ ఉపసర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినందునశుక్రవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించి ఉపసర్పంచ్ స్థానంలో చెక్ పవర్‌కు గాను 7వ వార్డు సభ్యులు వర్గాల రాంబాబును నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ సుజాత, వార్డు సభ్యులు ఆడపు సైదులు, బూడిద భారతమ్మ,కార్యదర్శి బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తగూడెం క్రైం, జనవరి 27 - ప్రభాతవార్త:



అనారోగ్యంతో మృతి చెందిన జిల్లా పోలీస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ వినీత్ శుక్రవారం అందించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాజబాబు కుటుంబానికి పోలీస్‌శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా కృషి చేయాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

చండ్రుగొండ, జనవరి 27 - ప్రభాతవార్త:



చిన్నమొత్తాల పొదుపు పథకాలపై ప్రభుత్వం వడ్డీరేట్లను పెంచిందని, ప్రజలు మరిన్ని పొదుపు పథకాల్లో చేరి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి కోరారు. చంద్రుగొండలోని ఉన్న తపాలా కార్యాలయాన్ని శుక్రవాయిరం ఆయన సందర్శించారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక మేళాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్స్ ఖాతాకు 8 శాతం, సుకన్య సమృద్ధి యోజన ఖాతాకు 7.6 శాతం, కిసాన్ వికాస పత్రంకు 7.2 శాతం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌కు 7.1 శాతం, మంతిలీ వడ్డీ పథకంకు 7.1 శాతం, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్‌లకు 7 శాతం, టైం డిపాజిట్‌లకు ఏడాదికి 6.6 శాతం, రెండేళ్లకు 6.8 శాతం, మూడేళ్ల 6.9 శాతం, ఐదేళ్లకు 7 శాతం, రికరింగ్ డిపాజిట్ పథకంపై 5.8 శాతం వడ్డీలు కేంద్ర ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గంగరాజు, ఉప తపాలాధికారి సురేష్, సిబ్బంది వెంకటేశ్వర్లు, నిహారిక, పురుషోత్తం తన్నీరు వెంకటేశ్వర్లు, వెంకట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని ధర్నా

నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని నారాయణపురం గ్రామ క్రాస్ రోడ్డు నుండి కిలోమీటర్ దూరం రోడ్డు అధ్వాన్నంగా తయారైనందున బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. కొంతసేపు రోడ్డుకు అడ్డంగా కూర్చుని రాస్తారోకో చేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ గతంలో బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు మధ్యలో వదిలేసి వెళ్లారని ఆరోపించారు. రోడ్డు గుంతలతో నిండి రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మిగిలిన రోడ్డంతా బిటి వేసి కిలోమీటర్ దూరం వదిలేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరారెడ్డి,నర్సింహరెడ్డి, సోమశేఖర్, నర్సి రెడ్డి, విజయ్, వంశీ, శ్రీరామ్, శ్రీకాంత్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సివిల్‌జడ్జీ

నెల్లికుదురు, జనవరి 27, ప్రభాతవార్త




విద్యార్థులు చట్టాలపై అవగాహణ కలిగి ఉండాలని తొర్రూరు సివిల్ జడ్జ్, లీగల్ అడ్వైసర్ తిరుపతి విద్యార్థుకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.....ప్రజలకు వారి రాజ్యాంగం కల్పించబడిన హక్కుల గురించి, న్యాయ సేవసంస్థల పాత్ర, పనితీరుపై ప్రజలను జాగ్రత్తం చేయడానికి విద్యా ర్థులకు తెలుసుకోవాల్సి న ఆవశ్య కత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఐలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొర్రూ రు, ప్రభుత్వ న్యాయవాది ప్రవీ ణ్‌రాజ్, న్యాయవాదులు మల్లేష్, రామకృష్ణనెల్లికుదురు ఏఎస్ఐ యాకయ్య, మోడల్‌స్కూల్ ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.

## సమీకృత వ్యవసాయంపై అవగాహన

నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం గ్రామంలో సమీకృత వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మీప్రియ ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కట్టంగూరు మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన 40 మంది మహిళలు సందర్శించారు. గ్రామానికి చెందిన వాసికర్ల శేషుకుమార్ పుట్టగొడుగుల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ, సహజ సిద్ధ వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతం, పలు రకాల ద్రావణాలు, సహజ సిద్ధ ఎరువులు తయారు చేస్తుండగా మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా రైతులు నాబార్డు సహకారంతో క్షేత్రాన్ని సందర్శించి సమీకృత వ్యవసాయంపై అవగాహన పొందారు. పశుగ్రాసాల సాగు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, పండ్ల, పూల తోటల, కూరగాయల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు వరికి బదులుగా సమీకృత వ్యవసాయం చేసి ఆదాయం పొందాలన్నారు. ఆదాయ, వ్యయాలపై శేషుకుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సినీ నటి జమునకు ఘన నివాళులు

చిట్యాల, జనవరి 27 ప్రభాతవార్త



ప్రముఖ సీనియర్ సినీ నటి, బహుభాషా చిత్ర కథానాయకురాలు, 150కు పైగా తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించిన జమునకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఘనంగా నివాళులు అర్పించారు. 1980లో కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేసిన జమున ఆకస్మిక మరణం ఎంతో కలచి వేసిందన్నారు. వారి కుటు ంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తేర ట్పల్లి హనుమంతు, వన పర్తి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షుడు పొద్దుటూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి ఉమాశంకర్, కనకదుర్గ దేవాలయం చైర్మన్ శీల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి బెలిదె సత్యనారాయణ, మండల యువజన సంఘం అధ్యక్షుడు కలకుంట్ల రవి, యూత్ ఉపాధ్యక్షుడు పోలా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 27 ప్రభాతవార్త



పట్టణంలోని సీతారాంనగర్‌కు చెందిన బొమ్మకంటి సైదులు గత ఆరునెలల క్రితం వ్యవసాయ మార్కెట్‌లో పనికి వెళ్లినపుడు వడ్ల బస్తాలు మీదపడటం వలన కాలు విరిగి గాయమైంది. కాలుకు ఆపరేషన్ జరగడం వలన గత ఆరు నెలలుగా ఇంటి వద్దనే ఉండి ఎటువంటి పనికి వెళ్లడంలేదు. రెక్కాడితే గానీ డొకా డ్డని సైదులు కుటుంబదీనస్థితిని చూసి ఓపెన్ ఐస్‌సొసైటి సభ్యులు శుక్రవారం వారికి ఒక నెల సరిపడా 25 కేజీల బియ్యం, 13రకాలనిత్యావసర సరుకులు అందించారు. ఓపెన్‌ఐస్ సొసైటి సభ్యులు సులువ చందు మాట్లాడుతూ ఇంటికి ఆధారమైన సైదులు అటు పనికి వెళ్లలేక ఇటు ఆస్పత్రి ఖర్చులు భరించలేక దీనస్థితిలో ఉన్నాడని దయచేసి ఆపదలో ఉన్నవారి కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, పిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మట్టంపల్లి జనవరి 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీ నర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తుంగతుర్తి, జనవరి 27, ప్రభాతవార్త:

న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తారని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేడు న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంతో పాటు న్యాయవాదుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, మురళి న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, తాళ్లపల్లి సత్యనారాయణ, కుంబం రణదీర్, హరిచరణ్, గుగులోతు రాజారాం, ప్రతాప్, సతీష్, అనిల్, నాగరాజు, రవికుమార్,

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

నిడమనూరు, జనవరి 27 ప్రభాతవార్త



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నారమ్మగూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మందడి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్టెబోయిన వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు బైరెడ్డి నర్సిరెడ్డి, గౌరవ సలహాదారులు వేటేడు మట్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోల్ చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షుడు పాలకల వెంకులు యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ నాగులు, యువజన కమిటీ అధ్యక్షుడిగా చేగోడి మల్లేష్‌యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య, రామిరెడ్డి, గోవిందరెడ్డి, నర్సిరెడ్డి, సైదిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

మట్టంపల్లి జనవరి 27 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని చిన్నపంగు గోపి ఇటీవల అనారోగ్యంతో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో పలువురిసమాచారం మేరకు గ్రామసర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి శు క్రవారం అతనికి రూ.5వేలు ఆర్థికసహాయం అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో ఆస్పత్రిలో వైద్యసేవలు అందవిధంగా కృషి చేస్తానని, వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మం జూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఇటీవల ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లు లేనివారికి మరుగుదొడ్లు కట్టిస్తున్న సందర్భంగా వాటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సైదులు, నాగరాజు, వెంకన్న, వీరస్వామి, జోషు, సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దు

చిట్యాల, జనవరి 27 ప్రభాతవార్త

బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను అధ్యక్షతన శుక్రవారం పట్టణంలోని విజెఎస్ గార్డెన్‌లో ప్రధాని మోదీ విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చదువుపై ఉండే ఒత్తిడి, పరీక్ష రాసే విధానం గురించి వివరించారు. విద్యార్థులు ఏ విధంగా రాబోయే రోజుల్లో ఉన్నత స్థానాల్లో ఎదిగే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీని నిర్వహించారు. 200 మంది విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొనగా పాల్గొన్న విద్యార్థులందరికీ నోట్ పుస్తకం, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శేపూరి రవీందర్, మైల నర్సింహ, గోలి ప్రభాకర్, మాన శ్రీనివాస్, గంజి గోవర్ధన్, మహాలింగం, కోళ్ల స్వామి, పల్లపు బుద్ధుడు, లింగస్వామి, ఇమ్మడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## మోతె శేఖర్ మృతికి సంతాపం

పాల్వంచ క్రైం, జనవరి 27 - ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుడు మోతె శేఖర్ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారులు ఎండీ మంజూరు, కిరణ్, బొల్లం భాస్కర్, తాళ్లూరి సత్యనారాయణ, రవీందర్, ఇజ్జగాని రవిగౌడ్, కేసుపాక ముత్తయ్య, బుడగం నాగేశ్వరరావు, శ్యాంరైనా, ఆదిల్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గిరిజన సంక్షేమశాఖలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

పాల్వంచ, జనవరి 27 - ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమశాఖలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని టీఎస్‌టీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాల్వంచ ఆశ్రమ పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి నందా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మా ట్లాడారు. పండిట్, పీఈటీలకు కూడా అందరితోపాటు పదోన్నతులు కల్పించాలని, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు కూడా పదోన్నతులు, బదిలీలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో బలరాం, భావ్‌సింగ్, సీతారాములు, వెంకటేశ్వర్లు, విజయ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలు

చిట్యాల, జనవరి 27 ప్రభాతవార్త

థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనిపెట్టిన రోజును పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానికంగా మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సంఘ జెండాను సంఘ భాధ్యులు ఆవిష్క రించారు. అనంతరం యూనియన్ సభ్యులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు ఖమ్మంపాటి నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి, మండల గౌరవ అధ్యక్షుడు బెల్లి యాదయ్య, గౌరవ సలహాదారులు ఆరూరి సత్తయ్య, చంద్రం, దేశపాక యాదగిరి, ఉయ్యాల శివ, నీలకంఠం, కడారి వెంకన్న, జడల మహేష్, గోకుల సతీష్‌రెడ్డి, దర్శా, తుకారాం, ఉయ్యాల యాదగిరి, గంజి శ్రీనివాసులు, గుడిసె లక్ష్మీనారాయణ, వెంకటేశం, అశోక్, లింగ స్వామి, మహేష్, జంగయ్య, సైదులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తపాలాశాఖ ప్రత్యేక మేళాలు

**-భద్రాచలం మార్క్ సబ్ డివిజన్ ఏఎస్పీ వి.సత్యేంద్ర**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

గ్రామీణ ప్రాంతాలలో తపాలాశాఖ ద్వారా మూడురోజుల పాటు ప్రత్యేక మేళాలు నిర్వహిస్తున్నట్లు భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ ఏఎస్పీ వి.సత్యేంద్ర తెలిపారు. దుమ్ముగూడెం సబ్‌పోస్టాఫీసును ఏఎస్పీ సత్యేంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో శని, ఆది, సోమవారాలు మూడు రోజుల పాటు ప్రత్యేక తపాలా మేళాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోస్టల్ శాఖ ఆద్వర్యంలో ఉన్న పథకాలకు జనవరి నుండి మార్చి వరకు వడ్డీ రేట్లు పెంచడం జరిగిందని, ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. పోస్టల్‌శాఖలో సీనియర్ సిటిజన్ ఖాతాకు 8 శాతం, సుకన్య సమృద్ధి యోజన పథకానికి 7.6శాతం, కిసాన్ వికాస్‌పథకానికి 7.2 శాతం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ 7.1 శాతం,



మంత్లీ ఇన్‌కం స్కీంకు 7.1 శాతం, నేషనల్ సేవింగ్ పథకానికి 1 శాతం, ఏడాది డిపాజిట్‌కు 6.6 శాతం, రెండు సంవత్సరాల డిపాజిట్‌కు 6.8 శాతం, 5 సంవత్సరాల డిపాజిట్‌కు 7 శాతం వడ్డీ రేట్లును పోస్టల్ శాఖ పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. పూర్తి సమాచారం కోసం స్థానిక బ్రాంచ్ పోస్టాఫీసును సంప్రదించాలని, ప్రజల నమ్మకానికి విశ్వస నీయతకు పోస్టల్ శాఖ మారు పేరు అని, మూడు రోజుల పాటు జరిగే ఈ పోస్టల్ శాఖ మేళాలో పోస్టల్ సిబ్బంది వడ్డీ రేట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం ఎస్.వీ.రావు, మెయిల్ వర్సెస్‌లు పీ.ఆనంద గోపాల్, దుర్గాప్రసాద్, పలువురు బ్రాంచ్‌పోస్టు మాస్టర్‌లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్‌లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో ప్రజలకు మరింత భరోసా

**-ప్రతి పల్లె అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం**
**-గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి**
**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని ఉప్పుసాక, పినపాక పట్టినగర్, జింకలగూడెం, మొరంపల్లి బంజారా, లక్ష్మీపురం, నకిరేపేట, గోపాలపురం, టేకుల చెరువు, ముసలిమడుగు, కృష్ణసాగర్, గ్రామాలలో సుమారు కోటి రూ.25లక్షల అంచనా నిర్మించుకున్న పలు సీసీ రోడ్లు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ సర్కార్ హయాంలో పల్లెలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు. రానున్న రోజులలో గ్రామాల రూపు రేఖలు మారుతాయని ఆయన అన్నారు. తెలంగాణ సర్కార్‌లో అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు. రైతు బీమా, రైతు బంధు పథకాలతో రైతులను ఆదుకుంటుందన్నారు. గ్రామాభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తున్నదని తెలిపారు. దళితులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం కేసీఆర్ ప్రభుత్వ గొప్పతనం అని ఆయన కొనియాడారు. ఏజెన్సీ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ ధ్యేయమని ప్రత్యేకంగా పినపాక నియోజకవర్గం ఏజెన్సీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ రూ.100 కోట్లు ఇచ్చారాని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మునిసిపల్ శాఖ మంత్రి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ మార్గ నిర్దేశకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథంలో దూసు కుపోతుంది అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. ప్రణాళిక బద్ధంగా సిపి రోడ్డు రహదారులు, మంజూరు చేసి వాటిని పూర్తి చేసేలా చూస్తున్నామన్నారు. పట్టణాలతో సమానంగా పల్లెల అభివృద్ధికి చెందుతున్నాయని కితాబిచ్చారు. ప్రజలకు కావలసిన సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నదని అన్నారు.



## యూత్ జోడో బూత్ జోడోను జయప్రదం చేయండి

సుజాతనగర్, జనవరి 27 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంచార్జి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆబీద్ అన్నారు. మండలంలోని గరీబ్‌పేట గ్రామంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహజంచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరిచేలా పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు పెంచాయని, ప్రజలను న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిపోయిన వెంకన్న, పెద్ద వెంకన్న, లక్ష్మణ్, తిరుపతి, సంపత్, తేజావత్ సాయి, గణేష్, అన్వేష్, వెంకటేష్, వివేక్, శ్రీను, నవీన్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చెర్లకు ఉత్తమ గురువు అవార్డు

కొత్తగూడెం టౌన్, జనవరి 27 - ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ గురువుగా ప్రభుత్వ అధికారిక ఆమోదం పొందిన కొత్తగూడెం శ్రీ శంకరాచార్య శ్రీ విద్యాపీఠం, శ్రీ విద్యా ఉపాసకులు డాక్టర్ కొచ్చెర్ల సురేష్‌కుమార్‌కు ప్రభుత్వం ప్రశంసా పత్రాన్ని అందించారు. కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావులు చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు గత 18 సంవత్సరాలుగా ఎన్నో ధార్మిక, ఆధ్యాత్మిక, శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఇటీవల కాలంలో గౌరవ డాక్టరేట్ పట్టాను కూడా అందుకున్నారు.

## "శ్రీగర్భ"లో సంతానం లేని వారికి పరిష్కార మార్గం

**అత్యాధునీక వైద్య సేవలు విలేకరుల సమావేశంలో వైద్యులు సుజాతరెడ్డి, బాల భాస్కర్‌రెడ్డి**

ఖమ్మం,జనవరి 27, ప్రభాతవార్త :



మెట్రో నగరాలకు ధీటుగా తక్కువ ధరతో ఐవీఎఫ్ అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో "శ్రీగర్బ" ఫెర్టిలిటీ సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు వైద్యులు సుజాతరెడ్డి, బాల భాస్కర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీగర్బ పెర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.న... ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంసీహెచ్ విభాగాలలో వైద్యం విద్యను అభ్యసించిన వైద్యురాలు సుజాతరెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో సంతాన లేమి సమస్యలకు పరిష్కారం చేపేందుకు శ్రీ గర్బ ఆస్పత్రిని నెలకొల్పినట్లు తెలిపారు. ఐయుఐ, ఐవిఎఫ్, ఐసీఎస్ఐ, ల్యాప్రాస్కొపిక్ విభాగాలలో తక్కువ ఖర్చుతో అత్యాధునీక వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. సంతానం లేక ఇబ్బందులు పడుతున్న వారికి శ్రీగర్బ ఫెర్టిలిటీ సెంటర్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ఏరియాలో ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:



తెలంగాణబొగ్గుగని కార్మిక సంఘం 21వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏరియాలోని ఓసీలు, మైన్‌లు, డిపార్ట్‌మెంట్‌లలో ఘనంగా నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని యూనియన్ జెండాను ఎగురవేశారు. జీకేవోసీ, పీవీకే 5 షాఫ్ట్, ఏరియా వర్క్‌షాప్, రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో టీబీజీకేఎస్ ఆవిర్భావం ఒక చరిత్ర తెలంగాణ రాష్ట్ర సాధన కార్మికుల హక్కుల పరిరక్షణ అనే డిమాండ్‌తో సింగరేణజ కార్మికులను మమేకం చేయాలనే పవిత్రలక్ష్యంతో ఆవిర్భావం చెందిందన్నారు. జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన అన్ని హక్కులను టీబీజీకేఎస్ సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కూసన వీరభద్రం, చిలక రాజయ్య, గౌస్, ఎండీ సత్తార్‌పాషా, శనగరపు కుమార్, నటరాజ్, నర్సింగం, సదానందం, పొదిల శ్రీనివాసరావు, నిమ్మల రాజేశ్వరరావు, జల్లి కిరణ్, వై.రవి, గడప రాజయ్యలు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్‌లో వడ్డీ రేట్ల పెంపు

కొత్తగూడెం టౌన్, జనవరి 27 - ప్రభాతవార్త:

జనవరి – మార్చి నెలలకు గాను పోస్టాఫీస్ వడ్డీ రేట్లను పెంచినట్లు కొత్తగూడెం పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ అధికారి రంజిత్‌కుమార్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక మేళాలు ద్వారా ప్రజలకు అన్ని పోస్టల్ సేవలను అందుబాటులోకి తీసుకొని వస్తున్నట్లు చెప్పారు. నగర, గ్రామీణ ప్రజలు అందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని, నమ్మకానికి విశ్వాసానికి పోస్టాఫీస్ పెట్టించి పేరని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్
# ఇండ్లు కేటాయించాలి

### విలేకరుల సమావేశంలో జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చేరుకుపల్లి బాబు

ఖమ్మం, జనవరి 27, ప్రభాతవార్త :



వంశపారపర్యంగా శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మాకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాబు శుక్రవారం డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబు మాట్లాడుతూ.... నగరంలోఇన వైకుంఠదామాలలో శవాలకు నిత్యం అంత్యక్రియలు నిర్వహించచే మేము కోవిడ్ ఫస్ట్, సెకండ్ దశలో ఎన్నో అనాథ శవాలకు అప్పటి మున్సిపల్ కమిషన్ ఆదేశాల మేరకు మా ప్రాణాలను పణంగా పెట్టి అంత్యక్రియలు నిర్వహించాం. అద్దె ఇండ్లలో నివసించే మాకు సొంత ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. శవాలు కాల్చే మాకు ఇంటి యజమానులు ఇండ్లు అద్దెకు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. వైకుంఠదామాలలో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మమ్ములను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మా సవస్యలను మేమే పరిష్కరించుకుంటాం. మా సమస్యల విషయంలో పార్టీల నాయకులు కల్పించుకోకూడదని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పంది వేణు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య, కె సైదులు, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు సమర్దవంతంగా నిర్వహించాలి

### అధికారులకు కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు

ఖమ్మం, జనవరి 27, ప్రభాతవార్త :





సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అన్ని కార్యాలయాల నిర్వహణను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పరిశీలించారు. అధికారులు ఉద్యోగుల విధి నిర్వహణ ఉపయోగిస్తున్న నూతన సమీకృత భవనాల కార్యాలయంలో విధులుపూర్తి స్థాయిలో నిర్వర్తించాలన్నారు. నూతన కలెక్టరేట్ భవనంలో అధికారులు సమర్దవంతంగా విధులు నిర్వహించాలన్నారు.

## ఏసీడీ ఛార్జీలను రద్దు చేయాలి

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:



కరెంట్ ఛార్జీల విషయంలో ఏసీడీ పేరుతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలను మోపడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ డీఈ కార్యాలయం ఎదుట కండ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డులతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, రూ.60 వేలు కోట్ల నష్టాల్లో ఎందుకు వెళ్లవలసి వచ్చిందో ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, తాటిపాముల హరికృష్ణ, ఆముదాల భరత్,ఆకుల విజయ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# వర్చువల్ మీటింగ్స్ ద్వారా పిల్లలకి సందేశం : మోడీ

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త :



భారత ప్రధాని నరేంద్రమోడీ పరీక్ష పై చర్చలో భాగంగా అన్ని స్కూల్లో పిల్లలతోటి వర్చువల్ మీటింగ్స్ ద్వారా పిల్లలకి సందేశాన్ని ఇస్తూ పరీక్షల సమయంలో భయపడవద్దని ధైర్యంగా ఉండాలని వారికి స్పూర్తిని కలిగించే విధంగా అనేక విషయాలు వివరించి అదే విధంగా కొంత మంది పిల్లలు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ వారి యొక్క మానసిక స్థితిని దృఢత్వం కోసం వారికి అనేక సందేశాలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ఖమ్మంలోని లిటిల్ ఇండియన్ స్కూల్ నందు, శాంతినగర్ స్కూల్లో వర్చువల్ మీటింగ్స్ ఏర్పాటు చేశారు. అదే విధంగా పరీక్ష పై చర్చల్లో బాగంగా పిల్లలకు పెయింటింగ్స్ కాంపిటీషన్ శుక్రవారం నిర్వహించారు. ఈ కాంపిటేషన్లో పాల్గొన్న వారికి మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో వచ్చినటువంటి, కాంపిటీషన్లో పాల్గొన్న వారందరికి సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్ మాట్లాడుతూ పిల్లల యొక్క చదువుకు సంబంధించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండా లని భయపడవద్దని వారిలో మానసిక ధైర్యాన్ని దృఢపరచి, వారిపట్ల చూపించిన టువంటి శ్రద్ధకు నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెంటల విద్యాసాగర్, మంద సరస్వతి, పిల్లలమర్రి వెంకట, కమటం శ్రీనివాస్, దొడ్డ అరుణ, అనంతు, ఉపేందర్‌గౌడ్, గడిల నరేషన, దాసరి శివ, గోలిపణి కుమార్, భవాని, ఖాదర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నియమిత కాలంలోగా
# దరఖాస్తులు సరిష్కరించాలి

### తహశీల్దార్‌కు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు

ఖమ్మం, జనవరి 27, ప్రభాతవార్త :



ధరఖాస్తులను నియమిత కాలంలోగా పరిష్కారానికి తహశీల్దార్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బల్క్ ఇష్యూల్యాండ్ సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్ ధరణికి సంబంధించి, బల్క్ ఇష్యూ ధరఖాస్తులపై చర్యలు పరిష్కరించాలన్నారు. మిస్సింగ్ ఖాతాలకు సంబంధించి ధరఖాస్తులపై చర్యలు తీసుకొని, పెండింగ్ ధరఖాస్తులన్ని వెంటనే పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారి శిరీష, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాసుపత్రా లేక మెడికల్ బోర్డు సెంటరా ?

### - వైద్యం గాలికి వదిలేసిన ఆస్పత్రి వర్గాలు

కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన సింగరేణి ప్రధాన ఆస్పత్రి కార్మికుల సేవలను విస్మరించి పూర్తిగా మెడికల్ బోర్డు కార్యక లాపాలకు కార్పొరేట్ ఆస్పత్రుల బిల్లులను చెల్లించ డానికే పరి మితమై ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ ను పూర్తిగా గాలికి వదిలేయడంతో కార్మికులు, రోగులు సరైన వైద్యం అందక నానా అవస్థలు పడు తున్నారు. ఇకనైనా ఆస్పత్రి వర్గాలు ఆస్పత్రిపై శ్రద్ధ పెట్టాలని ఏఐటీ యూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. వాస్తవాల్లోకి వెళ్తే... రోగ నిర్ధారణలో ప్రధానపాత్ర పోషిస్తున్న రక్త పరీక్ష కేంద్రంలోని బ్లడ్ టెస్టింగ్ మెషిన్, యూనిట్ గత నెల రోజులుగా పనిచేయక పోయినా పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఫలితంగా రోగులకు రక్త పరీక్షలు జరుగక రోగ నిర్ధారణ జరుగక రోగులు ఇబ్బందులు పాలవుతున్నారు. ఆ మెషిన్ ఎప్పుడు బాగవుతుందో తెలియని పరిస్థితి. దీంతోపాటు ఈసీజీ మషన్, బీపీ మెషన్లు, ప్లేట్‌లెట్స్ మెషిన్ కొరత, ఎంఆర్ఐ తదితర మిషన్లను ఏర్పాటు చేయడంతో పాటు అవి పనిచేసేలా చూడాలని కోరారు.

## వాలీబాల్ టోర్నమెంట్
# ప్రారంభోత్సవం

### నగర మేయర్ నీరజ, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ రాంబ్రహ్మం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త :



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 24వ డివిజన్ సెంట్‌మేరీస్ గ్రౌండ్‌లో సెంట్ మేరీస్ యూత్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ పునుకొల్లు రాంబ్రహ్మంలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టోర్నమెంట్‌లో పాల్గొనటానికి అనేక టీంలు చాలా దూరప్రాంతాల నుంచి ఆట కోసం వచ్చిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గెలుపు ఓటమి సహజం , క్రీడల వల్ల శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కలుగుతాయన్నారు. ఖమ్మం జిల్లాలోనే కాక ఇతర రాష్ట్రాలలో, రాష్ట్రస్థాయి లో జాతీయ స్థాయిలోకి వెళ్లాలని ఖమ్మం పేరు నిలబెట్టాలని యువత క్రీడలు పట్ల ఆసక్తి చూపించాలని అన్నారు. టోర్నమెంట్స్ నిర్వాహకులకు అందుకు సహకరించిన స్పాన్సర్‌సకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు చర్చి ఫాదర్ విశ్వంం, వరద నర్సింహారావు, వెంకటేశ్వర్లు, కాలేబు విశ్వనాధం, ప్రసాద్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను
# సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం లీగల్, జనవరి 27 - ప్రభాతవార్త:



వచ్చేనెల 11వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. రాజీపడదగిన క్రిమినల్ , సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాదాల కేసులు, బ్యాంకు ప్రి లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని అన్నారు.

## బీటీపీఎస్ క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి27 :*

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) వాలీబాల్ జట్టు క్రీడాకారులను శుక్రవారం జెన్కో కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న అభినందించారు. ఇటీవల హైద్రాబాద్ ఈఆర్‌పీలో జరిగిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ వాలీబాల్ టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ కనబరించి తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బి. పార్వతీ, కల్తి నర్సింహారావు, సీహెచ్. సాయిప్రసాద్, ఎం. నాగేశ్వరరావు, కె. చిట్టి బాబు, డి. రమేష్, కె.కృష్ణకుమార్, కె. రంగారావు,ఎస్. నర్సింహారావు, పి.తిరుపతయ్య, పి.భరత్, కె. మధు, జి. సంపత్ తదితరులు పాల్గొన్నారు.






## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి వైద్యసహాయ నిధి నుండి మండల పరిధిలోని డి.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారంనాగేశ్వరరావుకు రూ.60వేలు, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కందుల వెంకటరెడ్డికి రూ.46వేల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వైద్యఖర్చుల నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డి.జానిపాషా, తునికి కామేష్, మడకం రామారావు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, పొదుతూరి నాగరాజు, వాగే వెంకటేశ్వరరావు, పొడియం సుబ్బారావు, కొమ్ము రంజిత్‌కుమార్, జిలకర్ర గంగరాజుతదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక హక్కులను హరిపంజేయు



## శాసనాలు చెల్లవు

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు భారత రాజ్యాంగానికి మూడు స్తంభాలని, భారత పౌరులకు సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, స్వేచ్ఛ, న్యాయ సమానత్వాన్ని మన రాజ్యాంగం అందించిందని, ఆర్టికల్ 13 ప్రకారం ప్రాథమిక హక్కులకు హరించే అధికారం ఏ ప్రభుత్వానికి లేదని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరావు పునరుద్ఘాటించారు. శుక్రవారం బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అధ్యక్షతన జనవిజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగము, అమలు, తీరుతెన్నులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా పుట్టి స్వాతి, కోట అక్షయ, సాక్షత గెలుచుకున్నారు. విద్యార్థుల చేత రాజ్యాంగా పీఠికను ప్రతిజ్ఞ చేపించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గీత జ్యోతి, విశ్రాంత మండలాధికారి గంజి బాబు ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ అవర్చుకుని శాస్త్రీయ దృక్పదాన్ని కలిగి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జెవివి మండల సెక్రెటరి కామేశ్వరరావు, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం



*పినపాక (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన జనగం కావేరి ఉన్నత చదువులకు ఎంపికై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి శుక్రవారం రూ.5వేలు విద్యార్థినికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రేగా విష్ణు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మణుగూరులో నిర్వహించిన కేసీఆర్ కప్ పోటీలలో పినపాక మండలం ద్వితీయ స్థానం గెలుచుకుంది. ద్వితీయ స్థానంలో గెలుపొందిన నగదును నిరుపేద విద్యార్థి అయిన జనగం కావేరికి అందజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి



*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

నియోజకవర్గంలోని వాలీబాల్ ఆడే క్రీడాకారుల కోసం వాలీబాల్ కిట్లు కావాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి పాయం తీసుకెళ్లగా మంచి మనసుతో స్పందించిన శ్రీనన్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పంపించడం జరిగిందని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ మండలంలోని క్రీడాకారులతో పాయం మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాబోయే భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన వారిలో వైస్ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్, ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎడమకంటి పెద్ద రోశిరెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి, వీరంరెడ్డి సీతారామీరెడ్డి, పాలం లక్ష్మారెడ్డి, గాదె వెంకటేశ్వరరెడ్డి, దగ్గుపెల్లి ప్రభాకర్, వీవీబీ చారి, పుట్టి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మాదుగుల హరీష్ తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ట్రకీషియన్ డే వేడుకలు

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని పర్ణశాల సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం ఎలక్ట్రీషియన్ డేను ఘనంగా నిర్వహించారు. పర్ణశాల గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎలక్ట్రీషియన్ జెండాను స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ .. ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌లు విధుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరిబాబు, వందవాసు రామవరప్రసాదరావు, ఉపాధ్యక్షులు బలపాటి రాజు, ట్రెజరర్ ముక్కెర రాంబాబు, సభ్యులు అబ్రహం, సోడి భద్రం, పూనెం సురేష్, తెల్లం హరికృష్ణ, సాంబ, గోసంగి కిరణ్, మోహన్, పలువురు సబ్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం



*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి27 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్టుమెంట్‌ల వద్ద గులాబీ జెండాలు ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్‌నాయకులు అబ్దుల్‌రవూఫ్, డి.వీరభద్రయ్య, బానోత్ కృష్ణ, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, మునిగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో పీకేఓసీ-4 సరి కొత్త రికార్డు అభినందనీయం

*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4 బొగ్గు ఉత్పత్తిలో సరి కొత్త రికార్డు సృష్టించడం ఎంతో అభినందనీయమని ఏరియా జీఎం జీ. వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. 65 రోజుల ముందుగానే 2022-23 వార్షిక నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని పీకేఓసీ-4 సాధించిందన్నారు. ఈ నెల 26 వరకు 37లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిగాను 37.14లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఏరియాలో మరిన్ని రికార్డులు సృష్టించాలన్నారు. సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశిత సమయానికంటే ముందుగానే సాధించినందుకు గని ఉద్యోగులకు, ఆధికారు లకు, సూపర్‌వైజర్లకు, అన్ని యూనియన్ల ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అమ్మ వారి ఆలయం నిర్మాణానికి భూమి పూజ

*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ నందు శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయం నిర్మాణం కోసం ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి దంపతులు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు కొండవీటి దత్తాత్రేయశర్మ నేతృత్వంలో వేద పండితులు భూమి పూజ అత్యంత భక్తి శ్రద్దలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేవ అధ్యక్షు రాలు జి. సునీత, అధికారులు లక్ష్మీపతిగౌడ్, రాముడు, వీరభద్రుడు, రాంబాబు, నర్సి రెడ్డి, రమణ, టీబీజీకేఎస్ నాయకులు వి. ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ట్రకిషియన్ డే వేడుకలు

*చర్ల, (ప్రభాతవార్త) :*

ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా శుక్రవారం మండలంలోని ఎలక్ట్రీషియన్‌లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా సంత మార్కెట్ నందు సీనియర్ ఎలక్ట్రీషియన్ జే.చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషియన్‌లు మాట్లాడుతూ .. వృత్తిలో తగు జాగ్రత్తలు తీసుకుని పనిచేయాల్సిందిగా సలహాలు, సూచనలు ఇచ్చారు. అదేవిధంగా థామస్ ఆల్వా ఎడిషన్‌వారి యొక్క సేవలను గుర్తించుకోవాలన్నారు. అనంతరం బైక్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎలక్ట్రీషియన్‌లు చారి, వెంకట్రావు, నారాయణ, చక్రవర్తి, కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు,కోశాధికారి,తదితరులు పాల్గొనగా అదేవిదంగా చర్ల మండల ఉపసర్పంచ్ శివ పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**



ఇల్లెందు, ప్రభాతవార్త : ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర కల్యాణయోజన పథకం జిల్లా మినరల్ ఫౌండేషన్ ద్వారా సింగరేణి సంస్థ పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, టేకులగూడెం, తొడిదలగూడెం, మడంపల్లి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల గ్రామాలు సింగరేణి మండలంలో ఉన్నాయని, సింగరేణి మండలం ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్నదని, సింగరేణి కంపెనీ ఇల్లెందు ఏరియా పేరుతో ఉన్నదని ఈ పథకం ద్వారా వచ్చిన నిధులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దగ్గరికి వచ్చాయన్నారు. వచ్చిన తర్వాత సింగరేణి ప్రభావిత గ్రామాలను ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు గుర్తించాలని వినతి పత్రాలు ఇస్తున్నా సమాదానం లేదన్నారు. ఈ రకంగా గత నాలుగేళ్లుగా వినతులు ఇస్తూనే ఉన్నామని, ఏమాత్రం స్పందన లేదని గుమ్మడి తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగిందని, ఆ సమాచారం ద్వారా సింగరేణి ప్రభావిత గ్రామాలు అయిన నాలుగు గ్రామపంచాయతీలు లేవని, వాస్తవంగా సింగరేణి ఓసీ గనుల ద్వారా బ్లాసింగ్ ప్రభావంతో భూములు కోల్పోవడం గ్రౌండ్ వాటర్ తగ్గి పోవడం బోర్లు డ్రై అవ్వడం, ఇండ్లు బీటలు బారటం ద్వారా ఈ ప్రాంత ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. ఈ విషయంలో కలెక్టర్లను కలిసి చెప్పినా, సింగరే ణి అధికారులను కలిసిచెప్పుకున్నా సమా ధానం లేదని వివరిం చారు. పోలం పల్లి, ఉసిరికా యలపల్లి, టేకుల గూడెం, తొడిదలగూడెం, మడంపల్లి పంచాయతీలు సింగరేణి ఓసీ ద్వారా నష్టపోయాయని, సింగరేణి ఖర్చు చేస్తున్న నిధులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకరేమో ఆ ప్రాంతం ఖమ్మం జిల్లా పరిధి అంటారని, ఇంకొకరు ఆ ప్రాంతంలో తమ పనులు ఏమీ జరగలేదని అంటున్నారని తెలిపారు. తమ ప్రాంతానికి జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఈ ప్రాంతాలకు తగిన న్యాయం జరగకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని గుమ్మడి నర్సయ్య వెల్లడించారు.

# రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమం ఇతర రాష్ట్రాల ప్రజలు ఆకర్షితులవుతున్నారు





ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మండల 21 పిట్ ఏరియాలో బీఆర్ఎస్ నూతన పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ పెను మార్పులు సృష్టించబోతుందన్నారు. సీఎం కేసీఆర్, టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ పార్టీగా నామకరణం చేసిన తర్వాత దేశ రాజకీయ సమీకరణాలు మారాయన్నారు. దేశ ప్రజలు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ వైపు ఎంతో ఆశగా చూస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో జరిగిన బహిరంగ సభకు హాజరైన పంజాబ్, కేరళ, ఢిల్లీ ముఖ్యమంత్రులు తెలంగాణాలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నారని ఇంతకంటే నిదర్శనం ఏంటని ప్రశ్నించారు. ఇతర పార్టీ కార్యకర్తలు సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, 21 పిట్ ఏరియాలో నూతనంగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలను తీర్చేందుకు ఎల్లప్పుడు వారికి అండగా ఉండాలన్నారు. ఇప్పటి నుంచే ప్రజాక్షేత్రంలో విస్తృతంగా పర్యటిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీగా ఆవిర్భవించి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పబోతుందన్నారు. అనంతరం కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ ఇల్లెందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, నాయకులు పులిగండ్ల మాధవరావు, కృష్ణ, రమేష్, వైస్ ఎంపీపీ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

# బీసీ కుల గణనపై బీఎస్పి సంతకాల సేకరణ



ఇల్లెందు, ప్రభాతవార్త : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు మద్దతుగా కోటి సంతకాల సేకరణను ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ దేశ జనాభాలో బీసీల శాతం 52 శాతం కంటే ఎక్కువ ఉన్నారని, బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు పెంచాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చట్టసభల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు వెనుకబడే ఉన్నారని, వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈడబ్ల్యూఎస్ 10 శాతం కల్పించినప్పుడు దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు ఎందుకు కల్పించకూడదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతాకుల కాంతారావు, జిల్లా నాయకులు రాయల శ్రీనివాసరావు, పప్పుల గోపీనాథ్, నియోజకవర్గ ఇన్‌చార్జి తచ్చడి సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ పులిమాటి జ్ఞానసుందరం, రాంప్రసాద్, లోకేష్, కిరణ్, కాంపాటి కిరణ్, భట్టు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారింది



టేకులపల్లి, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమశాఖ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లకు సెప్టెంబర్ నెల నుండి నేటి వరకు జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ అన్నారు. శుక్రవారం కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో జరిగిన సీఆర్టీయు ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదునెలలుగాజీతాలు లేకపోవడంతో సీఆర్టీలకు కుటుంబ పోషణ భారంగా మారిందని, వారి కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబ సభ్యులకనీస అవసరాలు తీర్చుకోవడానికి ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పీఆర్సీ ప్రకారం పెరిగిన జీతాల ఏరియల్స్‌ను చెల్లించాలని ,సీఆర్టీలను రెగ్యులర్ చేసి ప్రతి నెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని, ఐటిడిఏ భద్రాచలం పరిధిలో తొలగిచబడిన సీఆర్టీలం దరిని విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటిఎఫ్ జిల్లా కౌన్సిల్ ఈ ముత్తయ్య, మండల కార్యదర్శి ఎం.శారధ, ఉపాధ్యాయులు బి.కస్నానాయక్, సిహెచ్ జానకీ, జి. బిచ్చ పాల్గొన్నారు.

## 7వ మహాసభను జయప్రదం చేయండి

**టేకులపల్లి:** ఈ నెల 29న కొత్తగూడెంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికు 7వ మహాసభలను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ ) రాష్ట్ర నాయకులు రాయండ్ల కోటిలింగం పిలుపు నిచ్చారు. శుక్రవారం కోయగూడెం ఓసి ఓబిలలో ప్రచారం లో మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులతో సింగరేణి మేనేజ్‌మెంట్ యాజమాన్యం వెట్టిచారికి చెయించుకుంటు కనీస వేతనాన్ని చట్టాలను అమలు చేసే పరిస్థితులు లేవని అన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మండలం 21 పిట్ క్వార్టర్ల ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. 21 పిట్ క్వార్టర్లకు రోడ్లు, కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సింగరేణి సంస్థ 21 పిట్ ప్రాంతంలో రూ.లక్షల కోట్లు సంపాదించుకొని, 21 పిట్ ప్రాంతాన్ని గాలికి వదిలేశారని వివరించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నుంచి అబ్దుల్ నబి, మొలుగు శ్రీను, సీపీఐ నుంచి ఉడత ఐలయ్య, వడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి రాజు, కో ఆప్షన్ సభ్యుడు హరికృష్ణ, టీడీపీ నుంచి క్లింట్ రోచ్, సీపీఐఎంఎల్ నుంచి గుళ్ల సైదయ్యులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో డ్రైనేజి పనుల ప్రారంభం



ఇల్లెందు, ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని డి బ్లాక్ ఏరియాలో డ్రైనీజి పనులను మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, వార్డు పెద్దలు శ్రీరాముల రాంబాబు, ఎం.జయప్రకాష్, రాజబోయిన వెంకన్న, శంకువార్ రాజేందర్, రాజు పాసి, ఉపేందర్, పండు, చిన్నిసింగ్, రాములోనియా పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రజత్ కోరి



ఇల్లెందు, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రజత్‌కోరి నియమితులయ్యారు. ఈ మేరకు భద్రద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు సేనాపతి మురళికృష్ణ నియామక పత్రం అందజేశారు. పార్టీ సిద్ధాంతాలకు, కట్టుబడి పనిచేయాలని, నియోజకవర్గంలో పార్టీ అభవృద్ధికి కృషి చేయాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



టేకులపల్లి,ప్రభాతవార్త: మండలంలోని సొసైటి డైరెక్టర్ గుడిపూడి కృష్టార్జునరావు కుమారుడి వివాహనికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌లు దంపతులను ఆశీర్వధించారు. కార్యక్రమంలో ఎంపీటిసి బాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ బాలునాయక్, బానోత్ కిషన్‌నాయక్, బానోత్ రామనాయక్, జాటోత్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే

<u>*దమ్మపేట, జనవరి 27 ప్రభాతవార్త:*</u>

యాంత్రీకరణతో ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే అని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర కమిటి పిలుపులోభాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలో మిగులు భూములన్ని వ్యవసాయ కార్మికులకు పంచి జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలను, హక్కులను ఏ ఒక్కటి అమలు కాని బడుగు జీవులు వ్యవసాయ కార్మికులేనని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా వీరి బతుకు మరీ అంధకారంలో మారినందున తప్పనిసరిగా ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన



చర్యలు తీసుకొని వీరిని ఆదుకోవాలని కోరారు. 55సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.10వేల జీవనభృతి, పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం కల్పించాలని, గ్రామాల వారీగా ఐడి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మిక చట్టాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో కుర్సం ముత్యాలరవు, కుంజా కాంతారావు, తాటి సత్యం, దుర్గమ్మ, వంకా నాగేష్, రాముడు, జగన్, కె సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో పాఠశాలలో వాయిస్ ఆఫ్ గర్ల్స్ కార్యక్రమం

<u>*దమ్మపేట, జనవరి 27 ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని డి గొల్లగూడెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో వాయిస్ ఆఫ్ గర్ ్ల్స కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎటిడిఓ చంద్రమోహన్ హాజరు కాగా ఐదు ఆశ్రమ పాఠశాలలకు చెందిన 384 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికలు క్లిష్ట సమయంలో ఎలా ఎదుర్కోవాలి, జీవిత లక్ష్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యునికేషన్ స్కిల్స్, ఆరోగ్య భద్రత తదితర అంశాలపై అవగాహన





కల్పించారు. ో డి గొల్లగూడెం పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, వార్డెన్ కె నాగమ్మ, భీమునిగూడెం హెచ్ఎం , కావిడగుండ్ల హెచ్ఎం, అశ్వారావుపేట, అనంతారం పాఠశాలలవిద్యార్థినిలు

## ఉత్తమ అధికారులకు సత్కారం



<u>*అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*</u>

గణతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న అధికారులను స్థాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిఓగా సీతారామరాజు, ఉత్తమ ఇఓగా గజవల్లి హరికృష్ణలు ప్రశంశాపత్రాలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యాలయంలో ఇరువురిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఆకూరి సుబ్రహ్మణ్యం, మట్లకుంట కామేశ్వరావు, ఆరేపల్లి నాగేంద్రరావు, మూల అప్పన్న, కట్టా శ్రీను, కేసుపాక నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ చల్లా ప్రసాద్ బదిలీ

<u>*అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*</u>



అశ్వారావుపేట తహశీల్దార్‌గా పనిచేస్తున్న చల్లా ప్రసాద్ బదిలీ కాబడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ నూతన ఆదేశాలలో భాగంగా అశ్వారావుపేట తహశీల్దార్‌గా పనిచేస్తున్న చల్లా ప్రసాద్ పినపాక మండలానికి బదిలీ అయ్యారు. అదే విధంగా ఇక్కడకు తహశీల్దార్‌గా జి లూతర్ విల్సన్ కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా లూతర్ విల్సన్ గతంలో ఇక్కడ డిటిగా పనిచేశారు.

## కంటివెలుగును విజయవంతం చేద్దాం

<u>*చింతపల్లి,27జనవరి, ప్రభాతవార్త:*</u>

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జర్పుల తండా సర్పంచ్ నిర్మలరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని జర్పుల తండాలో ఏర్పాటుచేసిన కంటివెలుగు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18సంవత్సరాలు పైబడినవారు చూపు మందగించిన వారు సత్వరమే కంటివెలుగు కేంద్రంలో పరీక్షలు చేయించుకుని ఉచిత కంటిఅద్దాలు, మందులు తీసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీదేవి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ శివకుమార్, అప్తోమెటిస్ట్ ఆరోగ్యయ్య, ఆయాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌ల ధర్నా



<u>*అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*</u>

పలు సమస్యల పరిష్కారంలో భాగంగా సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు పద్మ మాట్లాడుతూ ఐసిడిఎస్‌లో అంగన్‌వాడీ టీచర్‌లుగా పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నా కనీస వేతనం, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, పలు రాష్ట్రాల్లో హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్‌లు, పండుగ బోనస్‌లు ఉన్నాయని కాని మన రాష్ట్రంలో ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్‌వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదన్నారు. ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌లకు రూ.5లక్షలు ఇవ్వాలని, హెల్పర్‌లకు రూ.3లక్షలు ఇవ్వాలని కోరారు. పలు డిమాండ్‌ల సాధనలో భాగంగా మార్చి 1,2,3 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, కర్నాటి రాధ, కనకమహాలక్ష్మి, ప్రభావతి, వెంకట రమణ, సరోజిని, శాంతకుమారి, తాటి లక్ష్మి, శ్యామల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### బాలికల అవకాశాలు, హక్కులపై అవగాహన సదస్సు

<u>*మోత్కూరు, ప్రభాతవార్త :*</u>

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం వాయిస్ఫర్ గర్ల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 7,8,9 తరగతుల బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కౌమరదశలో ఉన్న విద్యార్థినిలకు సాధికరత అనే అంశాల మీద 12 రోజుల పాటు శిక్షణ తరగతులు ఇవ్వడంలో భాగంగా వెల్కమ్ టూ ప్రోగ్రాం ఇనాగిరేషన్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఈకో జెండర్, ఈక్వాలిటీ కో.ఆర్డినేటర్ నిర్మలజ్యోతి హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, పాఠశాల ప్రత్యేకాధికారిని సీ.హెచ్.యాదమ్మ, అధ్యాపక బృందం, ఉపాధ్యాయునీల బృందం, తదితరులు పాల్గొన్నారు




## మెచ్చాకు పంచాయతీ కార్మికుల వినతి



<u>*దమ్మపేట, జనవరి 27 ప్రభాతవార్త:*</u>

మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలుసుకొని తమ సమస్యలను వివరించారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ సెలవులను పంచాయతీ కార్మికులకు కూడా వర్తింప చేయాలని కోరారు. అదే విధంగా పంచాయతీ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిని కలిసి సమస్యలు పరిష్కరించాలని, అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రస్తావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పందేటి చెన్నారావు, పెరుమల రాంబాబు, ప్రభాకర్, మోహన్‌రావు, సహదేవుడు, జేమ్స్ నాగేశ్వరావు, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రతిష్ఠా వేడుకలు
## హాజరైన మాజీ ఎంపి పొంగులేటి



<u>*అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి త్రయాహ్నిక విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు 2వ రోజు వైభవోపేతంగా జరిగాయి. 2వ రోజైన శుక్రవారం ఆలయంలో విఘ్నేశ్వర పూజ, వాస్తుబల్లి, గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా బిందెలను తీసుకువచ్చి జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా గణపతి, గౌరి, చండి, నవగ్రహ హోమాలను వేదమంత్రాల నడుమ జరిపారు. నేడు ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది. ఇదిలా ఉండగా మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రతిష్ఠా వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. ఆయనతో పాటు నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

<u>*అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:*</u>



వినాయకపురం గ్రామంలో రామినేని శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు. అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇరువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిర్రం వెంకటేశ్వరావు, పొడియం సత్యవతి, వెంకన్నబాబు, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

# దేశంలో బిజెపి రాక్షస పాలన: రాములునాయక్

## -మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 27*

దేశంలో బిజెపి రాక్షస పాలన కొనసాగుతుందని తెరాస ప్రభుత్వ సంక్షేమపథకాలను తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలు జరుగుతున్నాయని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు. మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్,ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో వందలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రజల జీవనంలో మార్పుకు తపిస్తున్న నేత కెసిఆర్ అని కొనియాడారు. కేంద్రంలో బిజెపి సవతితల్లి ప్రేమను చూపుతుందని కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం లేదన్నారు. తెలంగాణలో బిజెపి వచ్చేది లేదు. చేసేది లేదని కొందరు నేతలు తమ ఉనికి కోసం బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. నేతలు వెళ్లినా కార్యకర్తల చూపు అటు లేదన్నారు. పార్టీ మారే



ఆలోచన ఉన్న నాయకులు మరోసారి పునరాలోచించుకోవాలని అన్ని వర్గాల సంక్షేమాన్ని విశ్వసించేది బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో తాను గెలుస్తున్నానని రాష్ట్రంలో కెసిఆర్‌నాయకత్వంలో వంద సీట్ల గెలుపుతో ప్రభుత్వం ఏర్పాటుచేయడం ఖాయమని ఆశాబావం వ్యక్తం చేసారు. కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ లబ్దిదారులకు ఇంటింటికి తిరిగి చెక్కులు అందజేయడం వారి కుటుంబాల్లో సంతోషాలను చూస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఆసరా వంటి పథకాలు రాజకీయాలకు అతీతంగా బిఆర్ఎస్‌పార్టీ ఒక్కటే అందిస్తుందన్నారు. అనంతరం కారేపల్లిలో షాదీముబారక్, కల్యాణలక్ష్మీ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఎంఎల్ఏ వెళ్లి చెక్కులను అందజేసారు. కుటుంబాలవారు ఎంఎల్ఏకు పూలతో ఘన స్వాగతం పలికారు.

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రెస్‌క్లబ్, ఇళ్ల స్తలాల కోసం కేటాయించాలని జర్నలిస్టులు ఎంఎల్ఏకు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, బూక్యా జాంలా, మండల బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అద్యక్షులు యడవల్లి రఘు, షేక్ మజీద్‌పాషా, బిందె రమేష్, మహిళా విభాగం అద్యక్షురాలు బానోతు పద్మావతి, వాంకుడోతు నరేష్, సర్పంచ్‌లు బానోతు కుమార్, అజ్మీర నాగేశ్వరరావు కురస ం సత్యనారాయణ, మొగిలి ఆదినారాయణ, మండల సర్పంచ్‌ల సంఘ అద్యక్షులు భూక్యా రంగారావు, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, బానోతు కోటి నాయక్, నాగేంద్రబాబు, బానోతు వీరన్న (చక్రం), వాంకుడోతు సక్రు, బానోతు భాస్కర్‌నాయక్, అడపా పుల్లారావు, తొగర శ్రీను, ఆదర్ల రామారావు, అడ్డగోడ అయిలయ్య పాల్గొన్నారు.

# మహిళలు హక్కులు బాధ్యతల గురించి తెలుసుకోవాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 27*

మహిళలు తమ హక్కులు బాద్యతల గురించి తప్పనిసరిగా తెలుసుకోవడంతోపాటు వాటిపై అవగాహన కలి ్గ ఉండాలని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్ అన్నారు. మండల పరిధిలోని గేటుకారేపల్లి పంచాయతీలోని మేకలతండా ఆశ్రమ పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ ఎన్‌జిఓ ఆధ్వర్యంలో పది రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఎంపిపికి పాఠశాల విద్యార్థులు పిఇటి సుస్మిత శిక్షణలో గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. పురుషులతో పాటు సమానంగా మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతూ ఉన్నత స్తానం పొందుతున్నారని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు సమాజం పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. యుక్తవయస్సు బాలికలు సంరక్షణ పద్దతులను అలవర్చుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుబ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్బంగా ఎటిడిఓ తిరుమలరావు మాట్లాడుతూ వాయిస్ ఫర్ గర్ల్స్ శిక్షణతో బాలికలకు తమ పరిధులు, మంచి చెడులపై స్పష్టమైన అవగాహన కలుగుతుందన్నారు. పలు పాఠశాలల్లో తెలిసీ తెలియని వయస్సులో చేసిన పొరపాట్లకు తమ విలువైన జీవితాలను కోల్పోయిన సంఘటనలు మనం చూస్తున్నామన్నారు. జిల్లాలోని



విద్యార్థులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పది రోజుల శిక్షణ కార్యక్రమంలో గేటుకారేపల్లి ఆశ్రమ పాఠశాలలో 402 మందికి, ఖమ్మంలో 1300 మంది విద్యార్థులు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 కేంద్రాలలో ఇలాంటి శిక్షణను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు వడితా నారాయణ, ఉపాధ్యాయులు హచ్చా, సుదర్శన్, భాస్కర్‌రావు, శివ, సూర్య, ప్రమీల, చంద్రయ్య, పిడి సీతారాం, వాయిస్ ఫర్ గర్ల్స కౌన్సిలర్లు సంధ్య, పూజిత, స్వాతి, కల్పన , శ్రావణి , జాస్విని, రచన, పూజ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు దాతలు సహకరించాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 27*

ప్రభుత్వ పాఠశాలల్లో స్తానికంగా దాతల సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సహకరించాలని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. సింగరేణి మండలం గుంపెళ్లగూడెం యుపిఎస్ పాఠశాలలో పంచాయతీ ఉపసర్పంచ్ యర్రబెల్లి దుర్గా శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పుస్తకాలు, పలకలు ఉచితంగా అందజేసారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపసర్పంచ్ విద్యార్థులకు సహకరించే క్రమంలో పిల్లలకు అందజేస్తున్న వస్తువుల పట ్ల



అభినందనలు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాల ద్వారా ఆరి ్ధకంగా చేయూతనిస్తూ పూర్తి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు గ్రామస్తులు కూడా తమ వంతు సహాయసహకారాలు అందివ్వాలని అన్నారు. పాఠశాలలో టాయిలెట్ల విషయమై పలువురు గ్రామస్తులు అడగ్గా ఎంపిపిని సంప్రదించి తగు నిధులు మంజూరి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, గ్లాసులు, పెన్నులను అందజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధా ్యయులు లక్ష్మి ్మ అనంద్, యర్రబెల్లి రఘు, విఎంసి కమిటి చైర్మన్ యర్రబెల్లి సుదాకర్,యర్రబెల్లి అనిల్. పల్లె సంతోష్, అందే స్వామి, యర్రబెల్లి జగన్, తిప్పారావు నాగేంద్రబాబు, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు బానోతు వీరన్న (చక్రం), రాంకిషోర్‌నాయక్, పాల్గొన్నారు.

# మంత్రి అజయ్‌కుమార్‌ను కలిసిన వైరా మున్సిపాలిటీ కమీషనర్ అనిత

*వైరా, జనవరి27,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఖమ్మంలో ఆయన క్యాంపు కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ ఇంచార్జి కమీషనర్ అనిత మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. వైరా మున్సిపాలిటీ ఇంచార్జి కమీషనర్‌గా బాద్యతలు చేపట్టిన తర్వాత మంత్రి అజయ్‌కుమార్‌ని కలిశారు. వైరా పట్టణ అభివృద్ధి పనులపై మంత్రి కొన్ని సూచనలు చేసినట్లు తెలిసింది.






## జిల్లా గవర్నర్‌గా నామినేషన్ వేసిన నంబూరు మధు



*వైరా, జనవరి27,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ సీనియర్ చార్టర్ నెంబర్ జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ లయన్ నంబూరు మధు జిల్లా విడిజి2 గవర్నర్‌గా నామినేషన్ వేశారు. జిల్లా గవర్నర్‌కు పోటీ చేసేందుకు లయన్స్‌క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లుక్లబ్ కార్యకర్గం ఏకగ్రీవంగా తీర్మానించారు. మార్చి5న జరిగే ఎన్నికకు నల్గొండలో గాట్ ఏరియా లీడర్ నామినేషన్‌కమిటీ చైర్మన్ జగిని భీమయ్యకు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2గా పోటీ చేసేందుకు నాలుగు సెట్ల నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ వేసిన అనంతరం నంబూరు మధు మాట్లాడుతూ విడిజి2 జిల్లా గవర్నర్‌గా పోటీ చేసేందుకు ఏకగ్రీవంగా క్లబ్ తీర్మానం చేసినందుకు వైరా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లకు కార్యవర్గంకు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, వై.బుచ్చిరామారావు, మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, నంబూరు విజయరాణి, నాళ్ళ నాగమల్లేశ్వరి, వనమా మణికుమారి, రాయపూడి రజని, గద్దె నీరజ, హనుమాయమ్మ, పుతుంబాక ఇంద్రాణి, చింతోజు సీత, రాయల అన్నపూర్ణ, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, పెనుగొండ ఉపేంద్రరావు, నాళ్ళ నాగేశ్వరరావు, కెవి.సుబ్బారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, రంగా సత్యనారాయణ, కొల్లా రాంబాబు, నంబూరు శ్రీనివాసరావు, నంబూరి రామారావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కాటేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లారాజుకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



*వైరా, జనవరి27,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇందిరానగర్ కాలనీ నివాసి పమినమ పమ్మి పుల్లారాజుకు శుక్రవారం మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్ధిక సహాయం చేశారు. పమ్మి పుల్లారాజు కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ధాతల సహకారం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత శాంతినగర్‌లోని పమ్మి పుల్లారాజు ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని రూ.5వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ పమ్మి పుల్లారాజు కిడ్నీ, గుండె సంబందిత వ్యాధులతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, మానవత్వంతో ధాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞపినత చేశారు. మార్పు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావుఉ, ఆదూరి ప్రేమ్‌కుమార్, కంభంపాటి సత్యనారాయణ, పమ్మి మణి, గరిడేపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వాదాలు, పరామర్శలు





**కల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం సర్పంచ్ కువ్వారపు విజయరావు కుమారుడు రామకృష్ణ-కృష్ణవేణి ల వివాహ వేడుకలో, కల్లూరు పట్టణంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి సోదరుడు సాలేహ కుమారుడు వివాహ వేడుకలో, చంద్యా తండాలో నున్నా వత్ సహస్ర - సునీల్ వివాహ వేడుకల్లో శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

**పరామర్శలు...**

మండల పరిధిలోని హనుమతండాకు చెందిన బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు జర్పుల రాములుకు ఇటీవల కిడ్నీకి సంబంధిత శస్త్ర చికిత్స జరగగా ఎమ్మెల్యే సండ్ర ఆయన్ను పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చంద్యతండాకు చెందిన గుగులోత్ సోని ఇటీవల మృతిచెందగా వారి నివాస గృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, సానుభూతి తెలిపారు. అలాగే చంద్యతండాలో జర్పుల లచ్చిరాం భార్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కాగా వారి గృహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, డీసీసీబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, ఉబ్బన వెంకటరత్నం, బొక్కా వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కుర్వారపు విజయరావు, అంకిరెడ్డి అనూష వెంకటరెడ్డి, రావి సూర్యనారాయణ, గంగవరపు శ్రీనివాసరావు, నందిగం ప్రసాద్, ధరావత్ మోహన్‌నాయక్, మోదుగు వీరయ్య, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బానోత్ బాలు, నాయకులు బానోత్ కృష్ణ, వడ్లమూడి నాని, ఖమ్మంపాటి పుల్లారావు, అజ్మీరా జమలయ్య, అయుబ్, సంతోష్‌రావు, బొగ్గుల రామిరెడిడ, సీహెచ్. కిరణ్, ఐలూరి నాగిరెడ్డి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, చిల్లిముంత వెంకటేశ్వరరావు, కిన్నెర బాబురావు, బొల్లెపోగు రవి, బానోత్ బంతిరామ్, భూక్యా హెమ్లా, బానోత్ హతీరాం, గుగులోత్ బాలు, నున్నా వత్ నాగులు, గుగులోత్ రాములు, బి. బంతి రామ్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా



**కల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త**

సత్తుపల్లి డిపో ఆర్టిసి ఆధ్వర్యంలో సుప్రభా ఫౌండేషన్ సహకారంతో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళ మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆదేశానుసారం అర్హులైన దివ్యాంగులకు సుప్రభా ఫౌండేషన్ అధినేత గొల్లమందల భాస్కరరావు సహకారంతో ఉచితంగా బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రభా ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు బస్సు పాస్‌లు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ బస్ పాస్‌లతో 50 శాతం రాయితీతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చన్నారు. దివ్యాంగులందరూ బస్‌పాస్‌లను పొంది సురక్షిత ప్రయాణానికి బస్సులలో ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వార్డు మెంబర్ తిప్పారెడ్డి రామనరసింహారావు, సెక్రటరి భాను యుగంధర్, పుర ప్రముఖులు బొక్క వెంకటేశ్వరరావు, థామస్ నాగేశ్వరరావు, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# ముని్సపాలిటీలో పారదర్శక పాలన అందించిన 'చైర్మన్ మహేష్'

**-మూడేళ్లలో రూ.35 కోట్లతో అభివృద్ధి పనులు -చైర్మన్‌ను సన్మానించిన మున్సిపల్ సిబ్బంది**






**సత్తుపల్లి,జనవరి 27, ప్రభాతవార్త :**

సత్తుపల్లి పురపాలక సంఘం చైర్మన్‌గా కూసంపూడి మహేష్ మరియు పాలకవర్గం మూడేళ్ల పారదర్శంగా పాలన అందించి నాల్గవ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా సత్తుపల్లి మున్సి పల్ కార్యాలయంలో అధికారులు మరియు సిబ్బంది కేక్ కట్ చేసి చైర్మన్ మహేష్‌ను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మహేష్ అధ్యక్షనత శుక్రవారం జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మూడు సంవత్సరాల కాలం మహేష్ పారదర్శకంగా, దిగ్విజయంగా అన్ని వర్గాల ప్రజలు మరియు అధికారులతో తత్సంబంధాలతో కొనసాగుతూ పారదర్శక పాలన అందిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ, సహకారాలతో పట్టణంలోని అన్ని వార్డులలో రూ. 35 కోట్ల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, మల్లూరు పద్మావతి అంకమ్ రాజు, ఎ. విజయ నిర్మల, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాల్, కె.అనీల్, ప్రవీణ్ తదితరులు చైర్మన్ మహేష్‌ను ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మూడేళ్ల కాలంలో కార్పొరేషన్‌ను తలదన్నే విధంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసి 'మహేష్ మార్క్' గా పేరుపొందారని ఈ సందర్భంగా వారు కొన్నారు. అనంతరం కార్యాలయంలో మున్సిపల్ కమిషన్ కె. సుజాత, మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్, మున్సిల్ ఏఇ సురేష్‌తదితర అధికారులు చైర్మన్ మహేష్‌త పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# నేడు శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్థంభ ప్రతిష్ఠ



**పెనుబల్లి, జనవరి 27, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అడవిమల్లేల (లంకాసాగర్) గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్థంభ ప్రతిష్ఠ, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నేడు అనగా శనివారం ఉదయం గం. 9.11 లకు గ్రామ సర్పంచ్ మందడపు అశోక్, కమిటి అధ్యక్షులు జొన్నలగడ్డ నాగరాజు ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య నేలపాదాలకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, రామన్న, రవి, ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, సొసైటి అధ్యక్షులు తాళ్ళూరి శేఖర్ పాల్గొన్నారు.

# గంగారంలో పనులు పరిశీలించిన ఎన్ఆర్ఎల్ఎం టీమ్



**సత్తుపల్లి,జనవరి 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీలో 2022-23 వ సంవత్సరంలో జరిగినటువంటి వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన పనులను నేషనల్ లెవల్ మానెటరింగ్ టీమ్ బి. నాగరాజు,ఎండి. రహెమాన్‌లు శుక్రవారం సర్పంచ్ మందపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సందర్శించి పనులను పరిశీలించడం జరిగింది. పంచాయతీలోని ఉపాధి హామీ పథకం కింద జరిగిన విలేజ్ పార్క్, నర్సరీ, మల్టీ లేయర్ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్ మరియు సీసీ రోడ్డు తదితర పనులు మ రియు ఉపాధి హామీ జాబ్ కార్డులను పైన తెలిపిన బృంధం పరిశీలించింది. అదే విధంగా పంచాయతీలోని వివిధ పింఛన్ల వివరాలు,మహిలా సంఘాలు పనితీరు మరియు సభ్యుల జీవనోపాధిలు తదితర పనులను వారు ఎన్ఎల్ఎం టీమ్ బృంధం పరిశీలించడం జరిగింది. వారి వెంట ఎంపిడిఓ సుభాషిణి, పీఆర్ఏఇ వెంకటేశ్వరరావు, ఏపిఎం సుబ్బారావు, ఏపిడి వెంకటపతి రాజు, ఈజీఎస్ ఏపీవో బాబురావు, ఎంపీఓ కృష్ణ, ఈజీఎస్ ,సెర్ప్, డీఆర్‌డీఏ, ఐసీడీఎస్ అధికారులు, పంచాయతీ సెక్రటరీ, సీసీలు, టీఏలు, ఎ ఫ్ఎ, ఈఓఎలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయండి : పీవో

**సత్తుపల్లి, జనవరి 27,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో రక్షణ, అవగాహనతో కూడిన పక్షోత్సవాలలో భాగంగా ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ఉద్యోగులకు శుక్రవారం అవగాహన కల్పించారు. సీఎంఆర్ 2017 ప్రకారం .. పని స్థలాల్లో ఉద్యోగుల వ్యక్తిగత భద్రత, బాధ్యతల గురించి ఈనెల 16 నుంచి 31వ వరకు జరుగుతున్న రక్షణ, అవగాహన పక్షోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు ఉత్పత్తితో కూడినటువంటి రక్షణ చర్యల గురించి పీవో నర్సింహారావు వివరించారు. కిష్టారం ఓపెన్ కాస్టు గని మొదలైన దగ్గరి నుంచి ఇప్పటి వరకు ఈ నెల 25న తేదీన ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 10 వేల 741.570 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి రికార్డు సృష్టించినందుకు గాను ఉద్యోగులను అభినందించి ఈ సందర్భంగా వారికి పీఓ మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ గోపి కిషోర్, రక్షణ అధికారి విక్రమ్ ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జేవీఆర్ ఓసీలో టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలు

**సత్తుపల్లి, జనవరి 27,ప్రభాతవార్త:**



సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టులో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకెఎస్) 21వ ఆవిర్భావ దినోత్సవం ఓసీ ఫిట్ సెక్రటరీ జె. శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ జేఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ సింగరేణిలో ఏ యూనియన్ చేయని విధంగా డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్,, విద్యుత్ బిల్లు మాఫీ, తెలంగాణ ఇంక్రుమెంట్, మెయిన్ హాస్పిటల్‌లో ఏసీ సౌకర్యం, సొంత ఇల్లు కట్టుకున్న ఉద్యోగస్థులకు రూ. 10 లక్షలపై వడ్డీ చెల్లింపు వంటి 57 డిమాండ్లను సాధించి పె ట్టిన ఘనత తెలంగాణ బొగ్గుగనికార్మిక సఘాలదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మాధవరెడ్డి, రమేష్, కె. వెంకటేశ్వర్లు, పి. శ్రీను, మురళీ, కోటేశ్వరరావు, రత్నాకర్ బాబు, ఏవీరావ్, స త్య నా రా య ఁ ణ , నర్సింహారావు, మల్లారెడ్డి, నర్సింహులు, రవి కుమార్, అశోక్ కుమార్, శ్రీధర్, సుదర్శన్ , తదితరులు పాల్గొన్నారు.

# హత్ సే హత్ జోడోను యాత్రను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**
వచ్చే ఫిబ్రవరి 6వ తేదీ నుంచి కాంగ్రేస్ పార్టీ చేపట్టనున్న హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాదు మాట్లాడుతూ దేశ సమైఖ్యత, సమగ్రత కోసం ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ చేస్తున్న కృషిని కాంగ్రేస్ కార్యకర్తలు ప్రజలకు వివరించి చెప్పాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం పాకులాడుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు



రూ.2లక్షలు రుణమాఫీ, రూ.500లుకే గ్యాస్, రూ.1200లు కూలీబందు, ధరణి పోర్టల్ పూర్తిగా రద్దు, అసైన్‌మెంట్ పోడు భూములకు పట్టాలు, పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. స్థలం ఉన్న ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నిర్మాణంకు ఆర్థిక సాయం, ధరల నియంత్రణ చేపడతామని ఆయన చెప్పారు. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండగా అమలు చేస్తామని ఆయన చెప్పారు. టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రేస్ కార్యకర్తలు ప్రజలకు వివరించి చెప్పి చైతన్యపర్చాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పై కాంగ్రేస్ కార్యకర్తలు పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, తోళ్ళ బుచ్చాలు, మాగం సైదులు, ఎంద్రాతి రిషికేష్, వడ్డే జగన్, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, సూరేపల్లి రవి, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, భూక్య రవి, సురేష్, సంజయ్, బాలాజీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన నామ. తుమ్మల. తమ్మినేని

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన



నిఖిల్ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నివాసంలో తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంతో భవిష్యత్



ఉన్న నిఖిల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకర విషయమని అన్నారు. నిఖిల్ తల్లిదండ్రులను ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రూరల్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణ/, డీసీసీబీ డైరెక్టరఖ్ ఇంటూరి శేఖర్, జడ్పీటీసీ వైవి ప్రసాద్, ముత్యాల



వెంకటఅప్పారావు, సాదు రమేష్‌రెడ్డి, శాఖమూరి రమేష్, రామనస హాయం వెంకట్‌రెడ్డి, తుఫాకుల యాలగొండ స్వామి, పత్తి శ్రీనివాస్, సీపీఎం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ముత్యాల వెంకట అప్పారావు, పాల్గొన్నారు.

# అందరినీ అలరించిన కలక్టర్ సతీమణి గౌతమి నృత్య ప్రదర్శన

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**
శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపలి ్లలోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న శ్రీభక్తరామదాసు 390వ జయంతి ఉత్సవాల ముగింపు రోజైన శుక్రవారం రాత్రి జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ సతీమణి గౌతమి ప్రదర్శించిన భరతనాట్యం అందరిని అలరించింది. గౌతమి ప్రదర్శించిన భరతనాట్య భంగిమలు సభికులను మంత్రముగ్దులను చేసాయి. తొలుత జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్, గౌతమి దంపతులతో పాటు ఇతర కుటుంబ సభ్యులు భక్తరామదాసు ధ్యాన మందిరంలో పూజలు చేసారు. అనంతరం, భక్తరామదాసు కాంస్య విగ్రహం వద్ద వారు భక్తితో నమస్కరించారు. ఆతర్వాత, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ సతీమణి గౌతమి చేసిన



భరతనాట్యం ప్రదర్శన సభికులను ఆనందోత్సవాలను కల్గించింది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడైన శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం నందు మూడు రోజుల పాటు భక్తరామదాసు జయంతి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్‌చక్రవర్తి, భద్రాద్రి దేవస్థానం సూపరిండెంట్ సాయిబాబా, నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, శీలం వెంకటలక్ష్మీ, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రిరమేష్, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, హరి శ్రీనివాసరావు, దేవులపలి ్ల సుధాకరరావు, నంచర్ల దేవివరప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తా పరామర్శ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త:**
మండలంలోని కూరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ మోతె నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబసభ్యులను శాసనమండలి చైర్మన్ గుత్తా సుకేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ డీసీసీబీ చైర్మన్ మోతె సోమిరెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్, మోతె పిచ్చిరెడ్డి, సర్పంచ్ బాషపోయిన ఉప్పలయ్య, నాయకులు మోతె యాదిరెడ్డి, ఎన్.గణేష్,మణికుమార్, తదితరులు ఉన్నారు.



# బంజారా సమాజ్‌వాసుల బస్సు ప్రారంభం

**పెద్దవూర, జనవరి 27 ప్రభాతవార్త:**
మహారాష్ట్రలో జరిగే శ్రీబాలాజీ భగవాన్ ప్రసాద్ స్వీకరణకై అఖిల భారత బంజారా కుంభమేళ జాతర నాగార్జునసాగర్ సత్ సేవాలాల్ ఆశీస్సుల కొరకు వెళ్లుతున్న నియోజకవర్గ బంజారా సమాజ్ బస్సుకు శుక్రవారం వైఎస్‌ఆర్‌టిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమావత్ స్వామినాయక్, పెద్దవూర మండల కేంద్రంలోని నాగారు ్జనసాగర్ హైద్రాబాద్ జాతీయ రహదారిపై జెండా ఊపి ప్రారంభించారు.




# చిలకబత్తిన వీరబాబుకు ఘనంగా సన్మానం



**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన ప్రంపంచ తెలుగు మహసభల సందర్భంగా అవార్డు పొందిన అనాసాగరం గ్రామంకు చెందిన కవి చిలకబత్తిన వీరబాబుకు శుక్రవారం నేలకొండపలి ్ల లోని భక్తరామదాసు జయంతి ఉత్సవాల సభలో స్థానిక భక్తరామదాసు విద్వత్ కళాపీఠం వారు శాలువా కప్పి భక్తరామదాసు మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యుల పెండ్యాల గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 26:**



హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు ధర్మానాయక్ ఇంటి నుంచి బాలునాయక్ ఇంటి వరకు సుమారు 4 లక్షల 40 వేల రూపాయతో 200 మీటర్లు నూతనంగా నిర్మిస్తున్న సీసీ డ్రైనేజీ ( మురికికాల్వ) నిర్మాణ పనులను మున్సిపాల్ కౌన్సిలర్ల ఫోరం జిల్లా చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీ మేరకు నిధులను మంజూరు చేశారన్నారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హాలియా, ప్రభాతవార్త జనవరి 26:**
అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారికి పుష్పగుచ్చాలను అందజేశారు. కార్యక్రమంలో కాట్నం వెంకన్నగౌడ్, షేక్ మౌలాలి, మునగాల సైదయ్య, చింతచర్ల వెంకన్న, మునగాల శివ, షేక్ అలీ, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ**





చింతకాని, జనవరి 27, ప్రభాతవార్త ః ఖమ్మం ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యనందిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో రూ. 35లక్షలతో నిర్మించిన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు పంచటంతో పాటు విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. గ్రామంలో దాతలు పాఠశాలకు స్థలం అందజేయటంతో పాటు ప్రహరీగోడ నిర్మాణానికి పాఠశాలల్లో మౌళిక వసతులకు విరాలాలు ఇవ్వటం పాతర్లపాడు గ్రామానికి ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. విద్యార్థుల సౌకర్యార్థం పర్నీచర్ ఏర్పాటుకు గ్రామానికి చెందిన కొత్తపల్లి రొంగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు రూ. 30వేలు చెక్కును మంత్రికి అందజేశారు. అనంతరం మంత్రి దళితబంధు యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులు, కార్మికులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా చింతకాని మండలంలో 3,462 దళిత కుటుంబాలకు గాను 100శాతం గ్రౌండింగ్ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... పిల్లలను మంచిగా చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దళితబంధు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ సైతం దళితబంధు పథకం గురించి తాను ప్రస్తావించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మాధ్యమంలో వద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే మన ఊరు6 మనబడి కార్యక్రమం ద్వారా మౌళిక సదుపాయాలు సమకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక సంస్థల అదనపు కలెక్టరుకు స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, ఏసీట్స కార్పొరేషన్ ఈడి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖాధికారి టి కిషన్‌రావు, పంచాయితీరాజ్, ఎస్ఇకెవికె శ్రీనివాస్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ, ఆర్అండ్‌బి ఈఈ శ్యాంప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ మంగిలాల్, జడ్పీటీసీ తిరుపతి కిషోర్, గ్రామ సర్పంచ్ పిచ్చయ్య, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చేతన మీసేవ భాగస్వామ్యం అభినందనీయం

**-భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త : సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా పట్టణంలోని చేతన మీసేవ వారు భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. ప్రతి ధరఖాస్తు మీ సేవా ద్వారా ఆన్‌లైన్‌లో చేసే పరిస్థితి నెలకొందని, చేతన మీసేవకు వచ్చే ధరఖాస్తుదారులకు తమ వంతుగా కులాలు, ఆదాయ, నివాస, ఆదాయ ధృవీకరణ, ఇతర ధరఖాస్తులపైన , ట్రాఫిక్ నిబంధనలు, రక్తదానం, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణపరిరక్షణ వంటి నియమాలు, కార్టూన్ బొమ్మలు, సూక్తులను చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ నాయక్ రూపొందించారు. శుక్రవారం వీటిని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ చేతులమీదుగా భద్రాద్రి పోలీసు శాఖ బృహత్తర కార్యక్రమాల్లో మీ సేవా నిర్వాహకులు తమ వంతు బాధ్యతను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, మీ సేవకు వచ్చే ధరఖాస్తుదారులు ఈ నియమాలను పాటించడంతో పాటు కుటుంబసభ్యులు, స్నేహితులు, తమ బంధువులు పాటించేలా చేయడం, రోడ్డు ప్రమాదాలు నివారించడం, రక్తదానం చేయడం, ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడవచ్చునని ఏఎస్పీరోహిత్ రాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి మీసే నిర్వాహకులు చెరుకూరి మల్లికార్జునరావు, చేతన మీ సేవ నిర్వాహకులు రంజిత్‌నాయక్ భూక్యా, మహేష్, శీలం రామ్మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.115 కోట్లు

**ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం, జనవరి 27 – ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీకి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.115 కోట్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇది ఒక కొత్త చరిత్ర అని, డీఎంఎఫ్‌టీ కింద రూ.75 కోట్లు, సీఎం స్పెసల్ ఫండ్ కింద రూ.40 కోట్లను మంజూరు చేశారన్నారు. ఈ రూ.115 కోట్లతో కొత్తగూడెం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. దశల వారీగా పనులు జరుగుతాయని, కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తామని, పట్టణ రూపురేఖలను పూర్తిగా మారుస్తామన్నారు. త్వరలోనే టెండర్లు పెట్టి పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు అమర్చిన మందు పాతరను నిర్వీర్యం చేసిన పోలీసులు

**-మావోయిస్టుల వికృత చర్యల వలన ప్రాణభయంతో బతుకుతున్న ఆదివాసీలు**



చర్ల, ప్రభాతవార్త : తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని కొండవాయి గ్రామసమీపంలోని అడవిలో చర్ల పోలీసులు బీడీ టీం సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సిబ్బందికలిసి, పోలీసులే లక్ష్యంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రెషర్‌మైన్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారు అడవులలో ప్రెషర్ మైన్‌లను అమర్చుతూ నిత్యం అడవులలో పశువులను, మేకలను మేపుకునే ఆదివాసీ ప్రజల ప్రాణాలతో వారి పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారి చర్యలు తునికాకు సేకరణకు వెళ్లబోవు ఆదివాసీల ఆదాయానికి అడ్డుగా మారాయని చర్ల ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు అన్నారు. అలాగే వారి ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తున్నాయని, గత సంవత్సర కాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు పోలీసులనులక్ష్యంగా చేసుకుని ఆదివాసీ ప్రజలు తిరిగే రోడ్ల ప్రక్కనే, ఆదివాసీల పోడు భూములకు, గ్రామాలకు సమీపాన మరియు ఆదివాసీ ప్రజల పశువులు మేతలకు వెళ్ళే గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ప్రెషర్ బాంబులను అమర్చడం వలన అవి ప్రమాదవశాత్తు పేలి చర్లకు చెందిన ఒక వ్యక్తి, రెండు ఆవులు తీవ్రంగా గాయపడ్డాయని, మరొక మూడు ఆవులు మరణించడం జరిగిందని, వరుసగా సంఘటనల నేపథ్యంలో అడవుల్లోకివెళ్ళేందుకు పోడు భూముల్లో వ్యవసాయం చేసేందుకు, పశువులను అడవులలో మేపేందుకు ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారని, మావోయిస్టు పార్టీ సభ్యులు అమర్చే ప్రెషర్‌బాంబుల వలన అనేకమంది ఆదివాసీల సంక్షేమాన్ని విస్మరించి ఆదివాసీల ప్రాణాలతో మరియు వారి పశువుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యుల వికృత చేష్టలు, అనాలోచిత, పైశాచిక చర్యల పట్ల, ప్రాణభయంతో, ఆదివాసీ ప్రజల నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులను ప్రశ్నిస్తేఆదివాసీలను మరియు వారి పశువులను అడవుల్లో తిరగకుండా ఆంక్షలు విధిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసీల అటవీ భూముల్లో, పోడు వ్యవసాయ భూముల్లో, అటవీ మార్గాన అనాలోచితంగా, మూర్ఖంగా ప్రెషర్ బాంబులను, మందుపాతరలను అమర్చి ఆదివాసీల ప్రజల, వారి పశువుల ప్రాణాలకు హానీ తలపెడుతున్న అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుల అనాలోచిత చర్యలను ఖండించాల్సిందిగా, వారిని గ్రామాల నుండి, అడవుల నుండి తరిమివేయాల్సిందిగా ఆదివాసీ సంఘాల వారికి, జంతు పరిరక్షణ సంఘాల వారికి, ఆదివాసీ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రొగ్రాం ప్రారంభించిన ఐటీడీఏ ఏపీఓ డేవిడ్‌రాజ్

భద్రాచలం ప్రభాతవార్త:





బాలికలను చైతన్య వంతులను గావించి వారి సర్వతో ముఖాభివృద్ధి కోసం రూపకల్పన చేసిన వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాముని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఐఏఎస్ వారి ఆదేశానుసారం శుక్రవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో భద్రాచలం ఐటిడిఏ ఏపీఓ జనరల్, ఆర్‌సిఒ డేవిడ్‌రాజ్ లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షకులు ఈ ప్రోగ్రాంలో బాలికలకు అనేక అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. 7,8,9 తరగతులు చదువుతున్న బాలికలకు ఈ ప్రోగ్రాం 10 రోజులపాటు సాగనుంది. ఈ సందర్భంగా ఐటిడిఏ ఏపీవో జనరల్, ఆర్‌సిఓ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ.. బాలికలకు ఈ ప్రోగ్రాం ఎంతగానో ఉపకరిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో బాలికలు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, పాఠశాల టీచర్స్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.